**నగరనిజం**
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 352 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 11 మంగళవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


# ప్రణయ్ హంతకుడికి ఉరి

**నల్లగొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు**

**న్యాయమూర్తి రోజారమణి తీర్పును స్వాగతించిన న్యాయవాదులుతుది తీర్పు నేపథ్యంలో కోర్టు వద్ద భారీ పోలీసు బందోబస్తు**

**చర్లపల్లి జైలుకు ఉరిశిక్షపడిన సుభాష్‌శర్మ**

**పరువు హత్యలు ఇకపై జరగొద్దు: ప్రణయ్ తండ్రి బాలస్వామి**

**ఆరుగురికి యావజ్జీవం**



**తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ జిల్లా స్పెషల్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టు సంచలన తీర్పు నిచ్చింది. ఈ కేసులో ఏ-2 నిందితుడు సుభాష్‌శర్మకు ఉరిశిక్ష, మిగిలిన ఆరుగురికి యావజ్జీవ శిక్ష ఖరారుచేస్తూ సోమవారం న్యాయమూర్తి రోజారమణి తీర్పు వెలువరించారు.**

నల్లగొండ, మార్చి 10 (నగరనిజం): మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రణయ్, అమృత 2018 జనవరిలో కులాంతర వివాహం చేసుకున్నారు. అమృత కుటుంబానికి ఈ వివాహం ఇష్టంలేకపోవడంతో ఇరు కుటుంబాల మధ్య వివాదం తలెత్తింది. ఈ క్రమంలో పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. అమృత మేజర్ కావడంతో ప్రణయ్‌తోనే ఉంటానని పోలీసుల సమక్షంలో చెప్పింది.

అమృత కులాంతర వివాహం చేసుకోవడం ఇష్టంలేని ఆమె తండ్రి మారుతీరావు 2018 సెప్టెంబర్ 18న సుపారీ గ్యాంగ్ సాయంతో అమృతతో కలిసి దవాఖానకు వెళ్లి వస్తున్న ప్రణయ్‌ను దారుణంగా హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టి 8 మందిపై కేసులు నమోదుచేసి దాదాపు 9 నెలలు శ్రమించి 1600 పేజీల ఛార్జిషీటు దాఖలు చేశారు.దాదాపు ఐదేండ్లపాటు విచారణ కొనసాగగా.. ఇటీవలే వాదనలు ముగియడంతో న్యాయమూర్తి తుది తీర్పు చెప్పారు. హత్య కేసులో ఏ–1గా ఉన్న మారుతీరావు (అమృత తండ్రి) కేసు విచారణ కొనసాగుతుండగానే 2020 విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.ఏ–2 సుభాష్‌శర్మ, ఏ–3 అస్ఘర్ అలీ, ఏ–4 అబ్దుల్ బా రీ, ఏ–5 కరీం, ఏ–6 శ్రవణ్‌కుమార్, ఏ–7 శివ, ఏ–8 నిజాం నిందితులుగా ఉన్నారు. వీరిలో సుభాష్‌శర్మకు బెయిల్ రాకపోవడంతో జైలులోనే ఉంటుండగా.. అస్ఘర్ అలీ మరో కేసులో సబర్మతి జైలులో ఉన్నాడు. మిలిగిన ఐదుగురు బెయిల్‌పై బయటకు వచ్చి విచారణకు హాజరవుతున్నారు.

### కన్నీటిపర్యంతమైన అమృత చిన్నమ్మ, సోదరి..

ఈ కేసులో ఏ–6 నిందితుడిగా ఉన్న మారుతీరావు సోదరుడు తిరునగరి శ్రవణ్‌కుమార్‌కు కోర్టు యావజ్జీవ శిక్ష విధించడం తో అతడి భార్య, కుమార్తె కోర్టు ఎదుట కన్నీంటి పర్యంతమయ్యారు. శ్రవణ్‌కుమార్ ఏ తప్పు చేయకున్నా పోలీసులు తెల్ల పేపర్‌పై సంతకాలు పెట్టించుకొని అన్యాయంగా కేసులో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు సర్ది చెప్పే ప్రయత్నంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు వారికి నచ్చజెప్పి కారులో ఎక్కించి బయటకు పంపారు.

### హైకోర్టుకు వెళ్లినా లాభం ఉండదు : హైడ్రా కమిషనర్

ప్రణయ్ హత్య కేసు తీర్పుపై హైడ్రా కమిషనర్, నాటి నల్లగొండ ఎస్పీగా పనిచేసిన రంగనాథ్ స్పందించారు. ఈ కేసులో హైకోర్టుకు వెళ్లినా న్యాయపరంగా పెద్దగా మార్పు ఉండదన్న అభిప్రాయం వెలిబుచ్చారు. అం త పకడ్బందీగా ఈ కేసులో 1600 పేజీల ఛార్జిషీట్ వేశామని తెలిపారు.విచారణ సమయంలోనే పోలీసులపై కొందరు నిరాధార ఆరోపణలు చేసినా తాము పట్టించుకోలేదని తెలిపారు. నిజాలు నిలకడగా తెలుస్తాయన్న సమ్మకంతో ముందుకు సాగామని చెప్పారు. ఈ కేసు టీనేజ్ యువతకు, వారి తల్లిదండ్రులకు ఓ గుణపాఠమని రంగనాథ్ పేర్కొన్నారు.

### తీర్పుతో నేరస్తులకు కనువిప్పు కలగాలి : ప్రణయ్ తండ్రి బాలస్వామి

( పణయ్ హత్య కేసు తుది తీర్పు నేపథ్యంలో మిర్యాలగూడలో ప్రణయ్ సమాధి వద్ద అతడి తల్లిదండ్రులు బాలస్వామి, ప్రేమలత, భార్య అమృత కుటుంబీకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలస్వామి కోర్టు తీర్పుపై స్పందించారు.ఈ తీర్పుతో నేర ప్రవృత్తి ఉన్నవారిలో మార్పురావాలని ఆక్షాంక్షించారు. పరువు హత్యలు ఇకపై జరగొద్దని ఆకాంక్షించారు. ప్రణయ్ హత్యతో తాము సర్వం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

# మారిషస్‌కు చేరుకున్న ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల రాష్ట్ర పర్యటన కోసం మంగళవారం మారిషస్ చేరుకున్నారు. అక్కడ ఆయన ఆ దేశ జాతీయ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని అగ్ర నాయకులతో చర్చలు జరుపుతారు. మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గులంఆహ్వానం మేరకు, మోడీ పర్యటనలో సామర్థ్య నిర్మాణం, వాణిజ్యం, సరిహద్దు ఆర్థిక నేరాలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలలో సహకారాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా బహుళ ఒప్పందాలపై సంతకాలు జరుగుతాయి. మారిషస్‌కు బయలుదేరే ముందు, మోడీ సోమవారం మాట్లాడుతూ తన పర్యటన రెండు దేశాల మధ్య సంబంధాలలో "కొత్త, ప్రకాశవంతమైన" అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని అన్నారు.మోడీ ద్వీప దేశంలోని సీనియర్ ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమవుతారు. ఆయన భారతీయ సమాజ సభ్యులతో కూడా సంభాషిస్తారు. భారతదేశం గ్రాంట్ సహాయంతో నిర్మించిన సివిల్ సర్వీస్ కళాశాల, ప్రాంత ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. తన నిష్క్రమణ ప్రకటనలో, ప్రధానమంత్రి మారిషస్ నాయకత్వంతో "మా ప్రజల పురోగతి, శ్రేయస్సు కోసం మా శాశ్వత స్నేహాన్ని బలోపేతం చేయడానికి, దాని అన్ని కోణాల్లో మా భాగస్వామ్యాన్ని" పెంచడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం జరిగే వేడుకల్లో భారత నావికాదళ యుద్ధనౌక, భారత వైమానిక దళానికి చెందిన ఆకాశ్ గంగా స్కైడైవింగ్ బృందంతో పాటు భారత సాయుధ దళాల బృందం పాల్గొంటుంది."మారిషస్ ఒక దగ్గరి సముద్ర పొరుగు దేశం, హిందూ మహాసముద్రంలో కీలక భాగస్వామి, ఆఫ్రికన్ ఖండానికి ప్రవేశ ద్వారం. మనం చరిత్ర, భౌగోళిక శాస్త్రం, సంస్కృతి ద్వారా అనుసంధానించబడి ఉన్నాము" అని మోడీ అన్నారు. "లోతైన పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై ఉమ్మడి నమ్మకం, మన వైవిధ్యాన్ని జరుపుకోవడం మా బలాలు" అని ఆయన అన్నారు. రెండు వైపులా ఉన్న వ్యక్తుల మధ్య సన్నిహిత, చారిత్రక సంబంధం ఉమ్మడి గర్వానికి మూలమని ప్రధానమంత్రి అన్నారు. మోడీ చివరిసారిగా 2015లో మారిషస్‌ను సందర్శించారు.

# శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం





తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానంలో టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోందని ఆలయ అధికారులు వెల్లడించారు. శ్రీవారి సర్వ దర్శనానికి 13 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. నిన్న శ్రీవారిని 69,746 మంది భక్తులు దర్శించుకున్నారు. 23,649 మంది భక్తులు తలనీలాలు సమర్పించగా, రూ.4.27 కోట్లు హుండీ ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానంప్రకటించింది. ఎండలు బాగా కొడుతుండడంతో కాలినడకన శ్రీవారి దర్శనానికి వస్తున్న భక్తులుతగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులు సూచించారు.

# రేపటి నుంచి బడ్జెట్ సమావేశాలు.. స్పీకర్ కీలక ఆదేశాలు




హైదరాబాద్: రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సభ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులను ఆదేశించారు. పది రోజులకంటే ఎక్కువ రోజులు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశముంది. అసెంబ్లీ ఎన్ని రోజులు నడపాలో ఇవాళ్టి బీఏసీలో నిర్ణయం తీసుకోనున్నారు. మార్చి 12న ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.రాబోయే అసెంబ్లీ సమావేశం, ఎమ్మెల్యేల కోటా కింద ఎమ్మెల్సీ ఎన్నికలు, గులాబీ పార్టీ రజతోత్సవ వేడుకలపై చర్చించడానికి శుక్రవారం సిద్ధిపేట జిల్లాలోని ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో ప్రతిపక్ష నాయకుడు తన పార్టీ సహచరులతో సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలు, ఇతర వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైనందుకు అధికార కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టడానికి సిద్ధం కావాలని మాజీ సీఎం పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆదేశించినట్లు సమాచారం. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగనున్న బహిరంగ సభ, ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న పార్టీ ఏడాది పొడవునా రజతోత్సవ వేడుకలు, ప్లీనరీ గురించి చర్చించడానికి కేసీఆర్ తన పార్టీ సహచరులతో ప్రణాళికలను చర్చించారని గులాబీ వర్గాలు తెలిపాయి.




# రాష్ట్రీయ కళా మంచ్ వికారాబాద్ జిల్లా కన్వీనర్‌గా సింగర్ పవన్

● ప్రకటించిన రాష్ట్ర కన్వీనర్ మల్లేష్

● విద్యార్థుల కళలను ప్రోత్సహించే దిశగా అడుగులేస్తా - సింగర్ పవన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 10 నగర నిజం :రాష్ట్రీయ కళా మంచ్ వికారాబాద్ జిల్లా కన్వీనర్ గా శ్యామల పవన్ కుమార్ కు రాష్ట్ర కన్వీనర్ మల్లేష్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రీయ కళామంచ్ అనేది కళాకారులు మరియు కళాభిమానులు స్థాపించిన ఒక వేదిక, ఇది కళ యొక్క వివిధ రూపాల్లో చదువుకున్న మరియు/లేదా ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. సమకాలీన కళ మరియు సాంస్కృతిక అభ్యాసానికి సంబంధించిన సమస్యలపై ఆసక్తికరమైన చర్చతో పాటు, విభిన్న కళా మరియు సాంస్కృతిక రంగాలకు చెందిన కళాకారులు, క్యూరేటర్లు, రచయితలు మరియు నిపుణులు తమ పని గురించి మాట్లాడటానికి, వివిధ రకాల కళారూపాలను ప్రదర్శించడానికి రాష్ట్రీయ కళామంచ్ ఒక వేదికను అందిస్తుంది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్ మాట్లాడుతూప్రతి కళాకారుడు తమ ప్రతిభను మెరుగుపరుచుకోగలరని, తద్వారా సమాజానికి మరియు సామాజిక మార్పు కోసం తమ కళను అందించగలరని. ఏ కళాకారుడి విజయానికైనా రాష్ట్రీయ కళామంచ్ ఇప్పుడు సూత్రాన్ని అంటే అభిరుచి ం ఉద్దేశ్యం ం వేదికను నమ్ముతుంది. తన కళ పట్ల మక్కువ మరియు వారు చేసే పనిపై నమ్మకం ఉద్దేశ్యం అంటే వారి కళకు అర్థం ఇవ్వడం లాంటిది రాష్ట్రీయ కళా మంచ్‌లో మేము ప్లాట్‌ఫామ్‌ను అందించే దిశగా బాధ్యత సక్రమంగా నిర్వహిస్తానని అలాగే నాపై నమ్మకం ఉంచి బాధ్యతలపగించిన రాష్ట్ర శాఖకు కృతజ్ఞతగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళామంచి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

● ప్రజావాణికి 99 దరఖాస్తులు

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 10 నగరనిజం :వికారాబాద్ జిల్లాలో ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 99 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే , గ్రామ పంచాయతి , ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్‌డిఓ వాసు చంద్ర ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రానికి చేరిన 'పది' ప్రశ్న పత్రాలు, ఆయా పరీక్ష కేంద్రాల పరిధిలోని పోలీస్ స్టేషన్లకు తరలింపు



నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 10 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) జిల్లాలో మార్చి 21 నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల ప్రశ్నాపత్రాలు నాగర్ కర్నూల్ కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో జిల్లా లోని ఆయా పరీక్షా కేంద్రాల పరిధిలోని పోలీస్ స్టేషన్ లకు తరలించారు. సోమవారం ఉదయం సెట్-2 పదవ తరగతి ప్రశ్నపత్రాల బండిళ్లు డిఇఓ రమేష్ కుమార్ పర్యవేక్షణలో విద్యాశాఖ అధికారులు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో ఉన్న స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన పదో తరగతి ప్రశ్నపత్రాలను ప్రత్యేక వాహనాల్లో ప్రశ్న పత్రాల బండిళ్లను పోలీసు బందోబస్తు నడుమ ఈ ప్రశ్న పత్రాలను 6 రూట్లలో నాగర్ కర్నూల్ జిల్లాలోని 59 పరీక్ష కేంద్రాల పరిధిలో ఉన్న 18 పోలీస్ స్టేషన్లకు పోలీసుల భద్రత ఏర్పాటు మధ్య తరలించి భద్రపరిచారు.

**ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ...**

పదోతరగతి ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని డిఇఓ సందర్భంగా తెలిపారు.ఈనెల 12వ తేదీన సెట్ 1 ప్రశ్నపత్రాలు జిల్లా కేంద్రానికి రానున్నట్లు డిఇఓ తెలిపారు.జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రావు దగ్గరుండి ప్రశ్నాపత్రాల తరలింపును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు శంకర్ నాయక్, బాలకిషన్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘునందన్ శర్మ, శ్రీనివాస్ రెడ్డి లు సెక్షన్ క్లర్క్ సాయిచరణ్, పవన్, శ్రీకాంత్ నాయక్, కార్యాలయ సిబ్బంది తదితరులు ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియలో పాల్గొన్నారు.

# పాన్‌గల్ మండల మహిళా సమాఖ్య ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కొల్లాపూర్ మార్చి 10 ( నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలులో భాగంగా పాన్‌గల్ మండల మహిళా సమాఖ్య కు ప్రభుత్వం మొదటి విడతగా కేటాయించిన 150 బస్సులలో పాన్ గల్ మండల మహిళా సమాఖ్య కు కూడ బస్ ను కేటాయించడం జరిగింది. ఇందుకుగాను పాన్ గల్ మండలం మహిళా సమైక్య కార్యాలయంలో ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మంత్రి జూపల్లి కృష్ణారావు,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్ గారికి ... మరియు డి ఆర్ డి ఓ శ్రీమతి ఉమాదేవి మేడంకి చొరవతో పాన్ గల్ మండల మహిళా సమాఖ్య కు ప్రభుత్వం 36 లక్షల విలువ గల బస్ ను కేటాయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 150 మండలాలకు మాత్రమే మొదటి విడత లో భాగంగా 150 బస్సులు కిరాయించడం జరిగింది. అందులో తెలంగాణ రాష్ట్రంలో మన పాన్ గల్ మండలం మహిళా సమాఖ్య కు కూడా ఎంపిక కావడం జరిగింది. ఈ బస్ ను టి జి ఎస్‌ఆర్ టి సి సంస్థకు అద్దెకు ఇవ్వడం జరుగుతుంది. తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ టీజీఎస్ ఆర్టీసీ కేరాయికి ఇచ్చి నెల వారీగా వచ్చే అద్దెతో మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవుతున్నాయి. మహిళలే వచ్చిన కిరాయితో ఆర్థికంగా బాగుపడలని ప్రభుత్వం ఇంత గొప్ప కార్యక్రమం చేపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పానగల్ మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి అయిన ఉమాదేవి మేడం హాజరై దాదాపు 100 మంది మహిళల సమక్షంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని పురస్కరించుకొని మహిళా శక్తి కార్యక్రమం అమలులో భాగంగా కేక్ కట్ చేయడం జరిగింది మరియు పాన్ గల్ మండలం మహిళలకు కూడ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలు షార్ట్ ఫిలిం చిత్రీకరణ కార్యక్రమం కోసం ఎనమల వెంకట రమణారెడ్డి దర్శకుడిగా షార్ట్ ఫిలింలో చిత్రీకరించడం జరిగింది 8 రోజులు పాటు వనపర్తి జిల్లాలోని వివిధ మండలాల్లో షూటింగ్ తీయడం జరిగింది. డైరెక్టర్ కో డైరెక్టర్ గా శ్రీకాంత్ రెడ్డి కెమెరామెన్ గా శివ కమిలి షార్ట్ ఫిలిమ్స్ చిత్రీకరించారు. మాట్లాడి ప్రభుత్వ పథకాల గురించి మరియు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల అమలు గురించి మన మండలం కు బస్ కేటాయించిన శుభ సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో పాన్ గల్ మండల మహిళా సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ జిల్లెల్ల వెంకటేష్ యాదవ్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వి లక్ష్మి పానగల్ మాజీ ఎంపిటిసి తంబళ్ల హైమావతిపానగల్ గ్రామ సంఘం అధ్యక్షురాలు ఎం డి మహమూద బేగం, వివిధ గ్రామాల నుంచి 100 మంది మహిళలు పాల్గొనడం జరిగింది.

# పెద్ద షాపూర్‌లో రెక్కలు విప్పుకున్న సెరేనే రిసార్ట్





● అత్యాధునిక హంగులతో రూపుదిద్దుకున్న సెరేనే రిసార్ట్, కన్వెన్షన్

● రిసార్ట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్

రాజేంద్రనగర్, మార్చి 10(నగరనిజం ప్రతినిధి):కాంక్రీట్ జంగిల్ లో క్షణం తీరికలేకుండా గడుపుతున్న నగర వాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని పంచడానికి హైదరాబాద్ శివారు ప్రాంతాలు ముస్తాబు అవుతున్నాయి.బర్త్ డే పార్టీల నుండి మొదలుకొని.... వివాహ శుభ కార్యాల వరకు జనం కాంక్రీట్ జంగిల్ మధ్యలో కాకుండా ప్రకృతి అందాల మధ్యన జరుపుకునేలా రిసార్టులు, కన్వెన్షన్లను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నారు. ఈ తరుణంలో నగర ప్రజల మదిని దోచేలా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దషాపూర్ వద్ద అత్యాధునిక హంగులతో రెక్కలు విప్పుకుంది సెరేనా రిసార్ట్ మరియు కన్వెన్షన్. అతర్వ డెవలపర్స్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న సెరేనా రిసార్ట్, కన్వెన్షన్ ను ఆదివారం రాత్రి లాంఛనంగా ప్రారంభించారు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ మేరకు షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ తో కలిసి సెరేనా రిసార్ట్, కన్వెన్షన్ కు రిబ్బన్ కట్ చేశారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. అతర్వ డెవలపర్స్ అధినేతలు సర్వోత్తమ్ కులకర్ణి,వి. సుబ్బారావు,ఇంజమూరి శ్రీనివాస్, వినోద్, మాధవ శర్మ, రాణా ఈ అందమైన రిసార్ట్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. మొత్తం 7 ఎకరాల విస్తీర్ణంలో సెరేనా రిసార్ట్ , ఓపెన్ కన్వెన్షన్ ను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దారు. కాంక్రీట్ జంగిల్ వాతావరణానికి దూరంగా.... పిల్లలు, పెద్దలకు ప్రకృతి రమణీయతను కళ్లకు కట్టేలా ఈ రిసార్ట్ ను అందంగా తీర్చిదిద్దారు. కేవలం రిసార్ట్, కన్వెన్షన్ వాతావరణం లా కాకుండా ఇండోర్ , అవుట్ డోర్ గేమ్స్, రెయిన్ డాన్స్, కార్పొరేట్ మినీ హాల్ ను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా 50 వేల చదరపు అడుగులలో ఓపెన్ రెస్టారెంట్ ను హై లైట్ గా తీర్చిదిద్దారు.

● ఆకట్టుకుంటున్న స్విమ్మింగ్ పూల్

సెరెనే రిసార్ట్ లో స్విమ్మింగ్ పూల్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. గేటు నుండి లోపలికి ఎంటర్ కాగానే కుడి వైపున రెస్టారెంట్ పక్కన స్విమ్మింగ్ పూల్ ను అందంగా తీర్చిదిద్దారు. అంతేకాకుండా రిసార్ట్ లోపలికి ఎంటర్ కాగానే రెస్టారెంట్ కు ఎదురుగా ఏర్పాటుచేసిన గణనాథుడి విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో ఈ రిసార్ట్ లో రెయిన్ డాన్స్, ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్ నగరవాసులను మంత్రముగ్ధులను చేయనుంది. కుటుంబ సమేతంగా వీకెండ్ ను ఎంజాయ్ చేయడానికి వీలుగా ఇక్కడ సదుపాయాలు కల్పించారు.

● ప్రజలకు సరికొత్త అనుభూతిని పంచడమే లక్ష్యం - అతర్వ డెవలపర్స్ యజమానులు

కాంక్రీట్ జంగిల్ వాతావరణానికి అలవాటుపడ్డ నగరవాసులకు ప్రకృతి అందాలను పంచాలనే లక్ష్యంతో సెరెనే రిసార్ట్, కన్వెన్షన్ ను అందంగా తీర్చిదిద్దడం జరిగిందని అతర్వ డెవలపర్స్ సంస్థ అధినేతలు సర్వోత్తమ్ కులకర్ణి, వి సుబ్బారావు, ఇంజమూరి శ్రీనివాస్, వినోద్, మాధవ శర్మ, రానా వెల్లడించారు. ఈ రిసార్ట్ ను సందర్శించడం ద్వారా ప్రజలు సరికొత్త అనుభూతిని పొందుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.





# సెరేనే రిసార్ట్ మహా అద్భుతం - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్-

● అతర్వ డెవలపర్స్ యజమానులను అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్









రాజేంద్రనగర్, మార్చి 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ వద్ద నిర్మించిన సెరేనే రిసార్ట్, కన్వెన్షన్ మహా అద్భుతమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రశంసించారు. నగర వాసులకు సరికొత్త అనుభూతిని పంచడానికి ఈ రిసార్ట్ ను అందంగా తీర్చిదిద్దారని ఆయన అతర్వ డెవలపర్స్ సంస్థ యజమానులను ప్రశంసలతో ముంచెత్తారు. శంషాబాద్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు రాకతో గ్రేటర్ హైదరాబాద్ తో పాటు శివారు ప్రాంతాలు దినదిరానికి అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఆదివారం రాత్రి పెద్ద షాపూర్ వద్ద సెరేనే రిసార్ట్, కన్వెన్షన్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్....సెరేనే రిసార్ట్, ఓపెన్ కన్వెన్షన్ నిర్మించిన తీరు అద్భుతంగా ఉందన్నారు. హైదరాబాద్ మహానగరంలో ప్రకృతిని ఆస్వాదించలేని వారికి ఈ రిసార్ట్ మధురానుభూతిని పంచుతుందని అభిప్రాయపడ్డారు. కుటుంబ సమేతంగా రిసార్ట్ ను సందర్శించే వారికి ఇండోర్, అవుట్డోర్ గేమ్స్ తో పాటు రెయిన్ డాన్స్, స్విమ్మింగ్ పూల్ వంటివి అందుబాటులో ఉండడం అభినందనీయం అన్నారు. దీనివల్ల కుటుంబ సమేతంగా రిసార్టును సందర్శించే వారికి మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

● సెరేనే రిసార్ట్ తో పెద్ద షాపూర్ కు మంచి గుర్తింపు వస్తుంది - చెక్కల ఎల్లయ్య ముదిరాజ్

పెద్ద షాపూర్ వద్ద అత్యాధునిక హంగులతో రూపుదిద్దుకున్న సెరేనే రిసార్ట్, ఓపెన్ కన్వెన్షన్ తమ గ్రామానికి వన్నె తెస్తుందని శంషాబాద్ మాజీ ఎంపీపీ, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. తమ గ్రామంలో విశాలమైన ప్రదేశంలో అందమైన రిసార్ట్ ను తీర్చిదిద్దిన అథర్వ డెవలపర్స్ సంస్థ యజమానులు సర్వోత్తమ్ కులకర్ణి, వి సుబ్బారావు, ఇంజమూరి శ్రీనివాస్, వినోద్, మాధవ శర్మ, రానా లను చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అభినందించారు.

● నేతలను సన్మానించిన అతర్వ యజమానులు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ లు చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు కొలన్ మహేందర్ రెడ్డి, కొడిగంటి చంద్రారెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్, కొత్వాల్ గూడ శ్రీనివాస్ గౌడ్,బీజేపీ నేత కేదార్ నాథ్, స్థానిక నేతలు బొద్దం కపిల్, శ్రీధర్ గౌడ్, మల్లేష్ యాదవ్, గౌస్ పాషా తదితర నేతలను అతర్వ డెవలపర్స్ సంస్థ యజమానులు సర్వోత్తమ్ కులకర్ణి, వి సుబ్బారావు, ఇంజమూరి శ్రీనివాస్, వినోద్, మాధవ శర్మ, రానా తదితరులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# పీఎం విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీ అమలు చేయాలి

● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 10 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో సాంప్రదాయ చేతివృత్తుల వారు ఆర్థికంగా మరింత స్థిరపడేందుకు పీఎం విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేటులోని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఛాంబర్ లో విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలను ఆదుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి స్వానిధి పథకం అమలు, పురోగతిపై వివిధ శాఖల అధికారులు, పథకం అమలు కమిటీ సభ్యులతో అదనపు కలెక్టర్ సుధీర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి అధికారులుతోడ్పాటునందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి తదితర 18 రకాల చేతివృత్తుల వారు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. సి.ఎస్.సి కేంద్రాల ద్వారా విశ్వకర్మ చేతి వృత్తుల వారు దరఖాస్తులు చేసుకునే విధంగా అదేవిధంగా అధికంగా పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. రుణాల కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. చేతి వృత్తులపై ఆధారపడే కుటుంబాలకు వివిధ వృత్తుల్లో శిక్షణ పొందేందుకు ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిబిసిడిఓ కే ఉపేందర్, మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, వెంకటయ్య, ఎస్సీ కార్పొరేషన్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గండి చెరువు గ్రామంలో సి.సి.రోడ్ల ప్రారంభోత్సవం

# రేషన్ కార్డుల పంపిణీ





గండి చెరువు/ నగర నిజం : గండి చెరువు గ్రామంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో సిమెంట్ కాంక్రీట్ (సి.సి.) రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఊరి నుండి స్మశాన వాటికకు వెళ్లే రోడ్డుకు రూ. 25 లక్షలు, రంగనాయక స్వామి దేవాలయం రోడ్డుకు రూ. 22 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులును ప్రారంభించారు. మాజీ సర్పంచ్ జక్కా సంజీవరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు (వైస్ చైర్మన్) సిహెచ్ భాస్కర్ చారి, ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్) ఉప కార్యనిర్మాణ ఇంజనీరు (ఏఈ) ఇంద్రసేనారెడ్డి, సహకార బ్యాంకు నిర్వాహకుడు (సొసైటీ బ్యాంక్ డైరెక్టర్) జక్క కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు (టెంపుల్ కమిటీ చైర్మన్) జక్క రవీందర్ రెడ్డి, ఉప కార్యనిర్మాణ ఇంజనీరు (ఏఈ) సూర్య తేజ, పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ) రాజశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అలాగే, గ్రామంలోని కొత్త నిత్యావసర సరుకుల కార్డుల (రేషన్ కార్డుల) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం 2025 సంవత్సరం ప్రారంభం సందర్భంగా గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు (పూజారి) రమేష్ పంతులు, కాంట్రాక్టర్ వెంకట్ రెడ్డి, (కారోబార్) కుమార్, మైదాన సహాయకుడు (ఫీల్డ్ అసిస్టెంట్) చంద్రకళ మరియు గ్రామస్థులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.పీ. సుధాకర్, టి.ఏ. పద్మ, ఉపసర్పంచులు చి. శేఖర్ రెడ్డి, పి. సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పి. శేఖర్ గౌడ్, బి. శ్రీశైలం, పి. అశోక్ గౌడ్, బి. సంతోష సుధాకర్, బి. లలిత కిషన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బి. రాము, పి. రాజు, బి. లలిత, పి. భార్గవి ,గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు ప్రగతి రిసార్ట్స్‌లో టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభ

● మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్







రాజేంద్రనగర్, మార్చి 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం లోని ప్రగతి రిసార్ట్స్ లో మంగళవారం నాడు తలపెట్టిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరులోని ప్రగతి రిసార్ట్స్ లో రంగారెడ్డి జిల్లా టీయుడబ్ల్యూజే ద్వితీయ మహాసభలను నిర్వహించ తలపెట్టినట్లు జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశాలకు ప్రెస్ అకాడమీ చైర్మన్, ఐజెయు అధ్యక్షుడు కే. శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని వారు తెలిపారు. అదేవిధంగా మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, ఐజేయు రాష్ట్ర కార్యదర్శి నరేందర్ రెడ్డి, ఐజేయు కార్యవర్గ సభ్యులు మాజిద్, కే.సత్యనారాయణ, నగునూరి శేఖర్, టియు డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, కార్యదర్శి రామ్ నారాయణ తదితర రాష్ట్ర, జాతీయ స్థాయి నేతలు ఈ సభలకు హాజరవుతారని జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.మంగళవారం ఉదయం 10 గంటలకు జరగనున్న జిల్లా మహాసభలకు జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న టీయుడబ్ల్యూజే సభ్యులంతా హాజరుకావాలని వారు సూచించారు. జిల్లా మహాసభ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు,సభ్యత్వ నమోదు తదితర అంశాల పై చర్చించడం జరుగుతుందని కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

● 25 వసంతాలు పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్టులకు సన్మానం

**టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా ద్వితీయ మహాసభలను పురస్కరించుకొని జర్నలిస్ట్ వృత్తిపరంగా రంగారెడ్డి జిల్లాలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించాలని నిర్ణయించినట్లు అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ప్రకటించారు.**

# శ్రీ భద్రాద్రి రాములయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విరాళం పంపిణీ

● ఉపాధ్యాయుడు రామకృష్ణకు ఘన సన్మానం



నారాయణపేట, మార్చు 10,( నగరనిజం): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో అప్పాజీ నగర్ కాలనీలో శ్రీలక్ష్మి దేవత దేవాలయం నిర్మాణం కోసం రూ 51, వెయ్యి 16 రూపాయలను భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ అధ్యక్షులు పిల్లి కంఢ్ల రామకృష్ణ ఉపాధ్యాయుడు ఆధ్వర్యం లో విరాళాన్ని అందజేయడం జరిగింది. ఇట్టి విరాళంను తన తల్లిదండ్రులను శ్రీమతి పిల్లికంఢ్ల జయ శ్రీ వెంకట రాములు చేతుల మీదుగా దేవాలయం కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. కమిటీ సభ్యులు సతీష్ కుమార్ బాలస్వామి లక్ష్మి బాలనసమ్మ చంద్రయ్య గోవిందు హెచ్ఎం బాలరాజు రవికుమార్ ఎస్ లక్ష్మయ్య బాలరాజు రవి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కుస్తీ పోటీలలో వారికి పౌష్టిక ఆహారం అందించేందుకు శ్రీ భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఒక్క వెయ్యి 16 రూపాయలు మూడు నెలలకు సరిపడే పౌష్టిక ఆహారాన్ని పాఠశాల కు అందజేయడం జరిగింది. అదేవిధంగా ధన్వాడ మండల కేంద్రానికి చెందిన ఆంజనేయులు కూతురు సుస్మిత ఎంబిబిఎస్ మూడో సంవత్సరం చదువుతున్నది అందుకు విరాళంగా పదివేల ఒక వంద 16 రూపాయలు విరాళాన్ని అందజేశారు. అదేవిధంగా ధన్వాడ మండల కేంద్రానికి చెందిన వికలాంగుడికి 5000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని భద్రాద్రి రాములయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. పాఠశాల హెచ్ఎం నరసింహ చారి, వెంకటేష్, రేఖ, సురేష్ బాబు,వెంకటమ్మ, అశోక్ కుమార్,సౌభాగ్యలక్ష్మి, శ్రీనివాసులు,సునీత,డెల్సన్, నరసింహారాజు, రామకృష్ణ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే చాంపియన్ షిప్ విజేతలకు బహుమతులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 10 నగరం నిజం కొత్తూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన అనంతరం మాట్లాడారు. ప్రాచీన కాలం నాటి నుంచి మార్షల్ ఆర్ట్స్ తో మానవునికి సంబంధాలు ఉన్నాయని, ఒక్కో దేశంలో ఒక్కో పేరుతో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందుతుంటారని చెప్పారు. నేటితనం చిన్నారులు, యువత కచ్చితంగా మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం ఉండాలని, చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ లో కూడా శిక్షణను పొందాలని సూచించారు. మార్షల్ ఆర్ట్స్ పై వివిధ ప్రాంతాలలో, గ్రామాలలో శిక్షణ ఇవ్వడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా బాలబాలికలు ఈ విద్యలో శిక్షణ పొందుతే స్వీయ రక్షణ తో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోవచ్చని తెలిపారు. కొత్తూరు మండల కేంద్రంలో మార్షల్ ఆర్ట్స్ పోటీలో నిర్వహించడం సంతోషకరమని, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి రాజేందర్ గౌడ్, మరియు యాదయ్య, సిటీ కేబుల్ వెంకటేష్, శ్రీశైలం, రవి నాయక్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబలి కేంద్రం,చలివేంద్రం ప్రారంభం

● మరికల్ ఎస్సై రాములు



నారాయణపేట, మార్చి 10, (నగరనిజం): నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని చలివేంద్రమును మరికల్ ఎస్సై రాములు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మరికల్ ఎస్సై రాములు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సేవ చేసే గుణం ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. వేసవికాలంలో దాహార్తిని తీర్చే విధంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికెల్ గ్రామ మాజీ సర్పంచ్ కస్తే లక్ష్మయ్య, కస్పే సతీష్ కుమార్, ఎల్ రాములు, ఎస్ కృష్ణయ్య, శ్రీనివాసులు శెట్టి, బోండాల మల్లేష్, నాగరాజు దండు ఎల్లప్ప నవీన్ పెద్ద లక్ష్మయ్య ఎర్రప్ప కుమార్, మల్లేష్,ఆనంద్,కురుమూర్తి, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# రేగడి చిలకమర్రి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 10 నగర నిజం కొందుర్గ్ మండలం లోని రేగడి చిల్కమర్రి గ్రామంలో రేగడి చిల్కమర్రి ప్రీమియర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభమైనవి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడ నిర్వాహకులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ క్రీడల్లో పాల్గొనడం వలన, క్రికెట్ క్రీడను ఆడడం వలన క్రీడాకారులు శారీరక దృఢత్వం పెరిగి, మానసిక సంతులన కలిగి క్రీడాకారులలో ఆలోచన విధానం పెరుగుతుందని అన్నారు. క్రీడల పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి లోపల క్రీడా స్ఫూర్తిని రగిలించారు.ఈ కార్యక్రమంలో తో కొందుర్గు మండలం మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచ్ లు,బంధులాల్,టేకులపల్లి మోహన్ రెడ్డి,నరసింహారెడ్డి,ఖలీల్,ప్రేమ్ కుమార్,ఆంజనేయులు, ఉపసర్పంచ్లు కుమార్,యాదయ్య గౌడ్ మరియు,దర్గ రాంచెంద్రయ్య,హరిశ్వర్ రెడ్డి,శేఖర్, కిరణ్,వీరేందర్ రెడ్డి,వేణు, శ్రీకాంత్,సందీప్,పి. శేఖర్,సత్యం,పెర్మల్ రెడ్డి,రాములు, ఉమెంతల్ క్రిష్ణ,నర్సిములు, శ్రీకాంత్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా స్థాయి సెమినార్‌ను విజయవంతం చేయండి

● మహేశ్వరం నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి బి దత్తు నాయక్,



మహేశ్వరం మార్చ్ 10 (నగరనిజం) :సిపిఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా స్థాయి సెమినార్ ను విజయవంతం చేయాలని మహేశ్వరం నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి బి దత్తు నాయక్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మున్సిపాలిటీ శ్రీ లక్ష్మీ గార్డెన్లో నిర్వహిస్తున్న సిపిఐ జిల్లా స్థాయి సెమినార్ కు భారీ సంఖ్యలో ప్రజలు కార్మికులు హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక విధానాలను చర్చించడానికి నేడు జరిగే సెమినార్ లో భారీ సంఖ్యలో ప్రజలు కార్మికులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రొఫెసర్ హరగోపాల్ పాశం యాదగిరి తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సెమినార్ లో భారీ సంఖ్యలో ప్రజలు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**పల్లె గడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ**



నారాయణపేట, మార్చి 10,( నగర నిజం): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిమిత రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట నియోజకవర్గం లోని మరికల్ మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామంలో ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పల్లె గడ్డ గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు నియోజకవర్గము ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఇందిరమ్మ ఇండ్లను నాణ్యతగా పనులు చేపట్టాలని అధికారులకు ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కొండన్న ఎంపీ ఓ పావని, పలు శాఖల అధికారులు, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంకట్రామారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ కుమార్,వెంకటరామరెడ్డి, చెన్నయ్య, గోవర్ధన్ ట్రైసన్ రాఘవేంద్ర, రాములు పాండు చిన్న రాములు, వెంకట్ రాములు కురుమూర్తి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా భూప నర్సింలు

- నారాయణ పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



నారాయణపేట,మార్చి 10, ( నగర నిజం): నారాయణపేట నియోజకవర్గంలోని మరికల్ పట్టణ అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు గా గూప నర్సిములుని సన్మానం నారాయణ పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఈ కార్యక్రమంలో సూర్య మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు వీరన్న , ఎస్సి సెల్ మండల అధ్యక్షులు చెన్నయ్య గారు, పట్టణ అధ్యక్షులు హరీష్,రామకృష్ణ రెడ్డి, రాఘవేంద్ర, మల్లేష్,రామకృష్ణ , రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ కోట ఏంఎల్సిల విషయంలో కుమ్మకయిన కాంగ్రెస్,బీఅర్ఎస్

- బీఅర్ఎస్ అభ్యర్థిని నిలబెడితే ఫిరాయింపు ఎంఎల్ఏ ల ఎవరి పక్కన ఉన్నారో తెలిసేది
- సీపీఐ నీ కాంగ్రెస్ కు తాకట్టు పెట్టారు
- బీజేపి రాష్ట్ర ఉపాదక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



హైదరాబాద్ మార్చి 10 (నగరనిజం న్యూస్ ) ఎంఎల్ఏ కోట ఏం ఎల్ సి ల విషయంలో కాంగ్రెస్ బీ అర్ ఎస్ కుమ్మకయ్యాయని బీజేపి రాష్ట్ర ఉపాదక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మెడియా సమావేశం లో మాట్లాడుతూ ఎన్నికల్లో ఫిరహింపు ఎంఎల్ఏ ల డిస్క్వాలిఫై చేయించే అవకాశం బీ అర్ ఎస్ కు ఉండే....ఎంఎల్ఏ లు మా పక్షం ఉన్నారని నిరూపించేందుకు అవకాశం కాంగ్రెస్ కు ఉండే...కానీ ఇద్దరు కలిసి ఉత్తితి కేసులతో ప్రజలను మభ్య పెడ్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ , బీ అర్ ఎస్ కుమ్మకు రాజకీయానికి ఇదో ఉదాహరణ అన్నారు. మిగులు ఓట్లున్న ఓట్ల కోసం బీ అర్ ఎస్ అభ్యర్థిని నిలబెడితే ఫిరాయింపు ఎంఎల్ఏ ల ఎవరి పక్కన ఉన్నారో తెలిసేదన్నారు. సేఫ్ గేమ్ ఆడుతున్న కాంగ్రెస్ , బీ అర్ ఎస్ సీపీఐ తాకట్టు రాజకీయాలు చేస్తోందన్నారు. సీపీఐ నీ కాంగ్రెస్ కు తాకట్టు పెట్టారు దీపదాస్ మున్షీ సమయంలో కాంగ్రెస్ , బీ అర్ ఎస్ మధ్య డూప్ ఫైట్ నడిచింది నటరాజన్ వచ్చాక రెండు పార్టీల మధ్య అసలే ఫైట్ లేదు ఏం ఎల్ సి ఎంపిక సీఎం మార్కా? హై కమాండ్ రీ మార్క? అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు.

# మహిళలలకు అన్ని రంగాలలో ఆర్థిక సామాజిక హక్కులు సమానత్వము సాధికారత స్వావలంబన



రంగా రెడ్డి మార్చి 10 (నగరనిజం న్యూస్) అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని, మహిళలలకు అన్ని రంగాలలో ఆర్థిక సామాజిక హక్కులు సమానత్వము సాధికారత స్వావలంబన సాదించాలని హెయిల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్, ఫసుటినా ఫౌండేషన్, పిల్లర్మాత ఫౌండేషన్, డాక్టర్ కాకుమాను జ్యోతి అన్నారు. సోమవారం ఉప్పర్ పల్లి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి కాకుమాను జ్యోతి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రేయసంగించారు. మహిళలు ఎదుర్కొంటున్నటువంటి ఎన్నో సమస్యలు, హత్యలు మానభంగాలు అదృశ్యం ఇలా ఎన్నో రకాలుగా మహిళలు పురుషాధిక్య ఆధిపత్యంలో నలిగిపోతున్నారు. ఈ నేపద్యం లో మహిళలు సంఘటితమై పొరతాయటం చేయాలని పిలుపనిచ్చారు.

# మున్సిపల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

- అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి
- పేదలకు రేషన్ కార్డులు, ఆసరా ఫించన్లు ఇవ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్
- పట్నం మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ కు వినతి



ఇబ్రహీంపట్నం, మార్చి 10 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడ సామెల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపాలిటీలో నెలకొన్న పలు సమస్యలపై సోమవారం మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం మున్సిపాలిటిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విపరీతంగా ఉన్నాయని అన్నారు. కాబట్టి ప్రజల సమస్యలు వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు. అలాగే ఇబ్రహీంపట్నంలో గత 8 సంవత్సరాల నుండి అనేక మందికి పింఛన్లు రాక, రేషన్ కార్డులు లేక, చాలా అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వాళ్ళ సమస్యలను తీర్చాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గాంధీనగర్ కాలనీలో 8వ వార్డులో నివసిస్తున్న ప్రజలు సీసీ రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా వాటర్ సమస్య కూడా తీవ్రంగా ఉందని తెలిపారు. వార్డులలో వీధిలైట్లు లేక ప్రజలంతా చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. కాబట్టి వాళ్ల సమస్యలు తీర్చాలని, 4 వార్డు వార్డులో సిసి రోడ్లు, స్మశానవాటికాలో స్నానాల గదులు నిర్మించాలన్నారు. బోయవాడ కాలనిలో డ్రేనేజ్ సమస్య చాలా ఉందని, గాంధీనగర్, బీజేఅర్ నగర్, అంబేద్కర్ నగర్, బృందావన్ కాలనీ బోయవాడ కాలనీ, త్రిశక్తి కాలనీలలో నీళ్ల సమస్య విపరీతంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. ఇండ్ల స్థలాలు లేని వారికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అర్హులకు ఫించన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, మున్సిపల్ కమిటీ సభ్యులు చెనమోని శంకర్, ఎర్పుల వీరేశం, చీమల ముసలయ్య, నూతనగంటి పురుషోత్తం, బోడ యాదగిరి, మహేష్, హనుమంతు శివ, సుశీల, కాలనీ వాసులు లలిత, శశికల, సీఎచ్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి
- పబ్లిక్ సర్వెంట్స్ ప్రీమియర్ లీగ్-2025" క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



హైద్రాబాద్ మార్చి 10 (నగరనిజం న్యూస్ ) "పబ్లిక్ సర్వెంట్స్ ప్రీమియర్ లీగ్-2025" క్రికెట్ టోర్నమెంట్ ను ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) మరియు ఢిల్లీలో తెలంగాణా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి శ్రీ ఏపీ జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణా ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ మరియు జి.ఎస్.టీ డిపార్ట్ మెంట్ మధ్య ప్రారంభ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించి,క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ ఏపీ. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామస్థాయి నుండి ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీయడం జరుగుతుందన్నారు. క్రీడల అభివృద్ధి కొరకు అధిక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. గత ఏడాది కాలంలోనే క్రీడల్లో విప్లవాత్మకమైన మార్పులు సాధించిన తెలంగాణ రాష్ట్రం రానున్న రోజుల్లో మరింత క్రీడాభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తుందని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్టి కమిషనర్ శ్రీమతి ధనలక్ష్మి, ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ డీజీకే పావని, డాక్టర్ హరికృష్ణ డాక్టర్ మీరా, టోర్నమెంట్ ఆర్గనైజర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలి

- అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వేడుకల్లో మల్లెపల్లి ప్రబాకర్



సంగారెడ్డి మార్చి 10 (నగరనిజం న్యూస్ )ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ-విముక్తి) ఆంద్ర, తెలంగాణ రాష్ట్రాల కమిటీలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపులో బాగంగా సంగారెడ్డి, బైపాస్ లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం నాయకురాలు పి.సునిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ ముఖ్య అథితిగా పాల్గొని ప్రసంగించారు. మార్చి-8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం అంటేనే? ప్రపంచ శ్రామిక మహిళా ఉద్యమం చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజు అని గుర్తుచేశారు. ఆకశంలో సగం, మానవ జాతిలో సగ బాగమైన మహిళలు అన్నిరకాల అసమానతలు, దోపిడీ, పీడన, అణిచివేత, వివక్షతలను నేటికీ ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 1910 కోపెన్ హెగెన్ లో రెండవ అంతర్జాతీయ శ్రామిక మహిళా సదస్సు జరిగిందని, అందులో ప్రతిపాదించిన మేరకు ప్రతి సంవత్సరం మార్చి-8 ని అంతర్జాతీయ శ్రామిక మహిళా దినంగా జరుపుకోవాలని ఇచ్చిన పిలుపులో బాగంగా నేడు సంగారెడ్డిలో శ్రామిక మహిళా దినోత్సవం జరుపుకుంటున్నదకు విప్లవ జేజేలు తెలియజేశారు.ఇటీవల మధ్య భారతదేశంలో కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోదీ, అమిత్ షాల ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో గత సంవత్సర కాలంగా 200 మందికి పైగా సామాన్య ఆదివాసి మహిళలను, పిల్లలను, యువకులను పొట్టనపెట్టుకుందని, సుమారు 300 మందికి పైగా మావోయిస్టులను కేంద్ర సైనిక బలగాలు ఎన్ కౌంటర్ పేరుతో హతమార్చారని ఆరోపించారు. గిరిజనుల పాదాల క్రింద ఉన్న అటవి భూములలో అపారమైన సంపదలు ఉన్నాయని, వాటిని బడా కార్పొరేట్ శక్తుల దోపిడీకి గురికాకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి కాపాడుకొంటున్న ఆదివాసి గిరిజన ప్రజలను మావోయిస్టులుగా ముద్రవేసి, వారిని అడవి నుండి బలవంతంగా గెంటివేసే కుట్రలో బాగంగానే అంతిమ యుద్ధం పేరుతో జరుపుతున్న సామూహిక అత్యచారాలు, హత్యలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 400 క్యాంపులు, 10 లక్షల సైనిక బలగాలు, డ్రోన్లు, రాకెట్ రాంచర్లు, యుద్ద విమానాలు, అదునాతనమైన యుద్ద పరికరాలతో జరుపుతున్న మరణహోమాన్ని, ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని మల్లెపల్లి ప్రబాకర్ డిమాండ్ చేశారు. ఆదివాసి మహిళలపై అత్యాచారాలకు పాల్పడి, ఆతర్వాత ఎన్ కౌంటర్ పేరుతో కాల్చి చంపడాన్ని పీఓడబ్ల్యూ(విముక్తి) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ తీవ్రంగా ఖండించారు. 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినాన్ని పురస్కరించుకుని ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా సంఘటితంగా ఆదివాసుల జీవించే హక్కుకై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇదేశంలోని మహిళల కట్టు, బొట్టు ఆచారాలతో పాటు ఆట, పాట, పని, చదువు, ఉద్యోగాల విషయాల్లో చులకన చేయబడుతున్నారని తెలంగాణ రైతు-కూలీ సంఘం రాష్ట్ర కన్వీనర్ నకిరేకంటి చిట్టిబాబు ఆవేదన చెందారు. సామ్రాజ్యవాద విష సంస్కృతిలో బాగంగా మార్కెట్లో సరుకుగా చూసే ప్రపంచ సుందరిమణుల అందాల పోటీలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, ప్రేమ పేరుతో పెట్రోల్, యాసిడ్ దాడులు, దౌర్జన్యాలు, పరువు హత్యలు పెరిగాయాని అన్నారు. స్త్రీ వ్యక్తిగత గోపత్యలను దెబ్బతీసి, బలవంతపు చావులకు గురిచేస్తున్నారని చిట్టిబాబు గుర్తుచేశారు. యావత్ శ్రామిక మహిళాలోకం పురుషాధిక్యత, కుటుంబ హింసకు వ్యతిరేకంగా హక్కుల సాధన, స్త్రీ స్వేచ్ఛ, స్త్రీ పురుష సమానత్వం, సమానవేతనం కోసం పోరాడుతూనే స్త్రీలపై బానిసత్వాన్ని రుద్దే బ్రాహ్మణీయ మనువాద పితృస్వామ్యంపై సంఘటితంగా ఉద్యమించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు.- (ఇఫ్టూ)) జాతీయ కన్వీనర్ షేక్ షావలి కోరారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక, ప్రజావ్యతిరే విధానాల మూలంగా పురుషులతో పాటు స్త్రీలు కూడ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడి, కనీస జీవన ప్రమాణాలకు దూరం అవుతున్న నేపథ్యంలో మౌనాన్ని వీడి, దోపిడీ, పీడన, అణిచివేతకు ఉద్యమించాలని సూచించారు. మణిపూర్, హర్యాన, గుజరాత్, ఢిల్లీ, ఉత్తర, మద్య ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో రాజ్యా అణిచివేతలో బాగంగా మహిళలపై జరుగుతున్న హత్యలు, సామూహిక అత్యాచారాలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళలు వర్గపోరాటాలలో బాగస్వామ్యం కావాలని సభాధ్యక్షురాలు పి.సునీత విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులతో పాటు బలమైన విప్లవ శ్రామిక మహిళా పోరాట నిర్మాణానికై కృషి చేయవలసిందిగా కోరారు. ఈ పై కార్యక్రమంలో సంతోష, లక్ష్మీ, లలిత తదితర పీఓడబ్ల్యూ(విముక్తి) కార్యకర్తలు ప్రసంగించారు.

# రాజకీయాల నుంచి నటనలోకి రానున్న జగ్గారెడ్డి



న్యూ డిల్లీ మార్చి 10 (నగరనిజం న్యూస్ ): కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాజకీయాల నుంచి నటనలోకి రానున్నారు. ' జగ్గారెడ్డి వార్ ఆఫ్ లవ్' పేరుతో సినిమా తీయనున్నట్టు సమాచారం. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా రానుంది. తెలుగు, హిందీ భాషల్లో చిత్రీకరణ చేయనున్నారు. ఓ ప్రేమ కథ సినిమాలో నటిస్తున్నానని జగ్గారెడ్డి తెలిపారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. నిజ జీవిత పాత్రనే సినిమాలో పోషిస్తున్నానని వివరించారు. త్వరలో సినిమా వివరాలు వెల్లడిస్తానన్నారు. రాజకీయాలలో కూడా తన సేవలు ఉంటాయని చెప్పారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఓ ఆడపిల్ల పెళ్లి చేయడమే లక్ష్యంగా సినిమా కథ ఉండనున్నట్టు సమాచారం. ఉగాది వరకు కథ వినని తరువాత సినిమా పేరు ప్రకటిస్తానని, పిసిసి, ముఖ్యమంత్రి సమాచారం ఇచ్చిన తరువాతనే సినిమా చేస్తానని పేర్కొన్నారు.

# ఏజెంట్ల వ్యవస్థను తొలగించాలని సోమవారం మెదక్ కలేక్టర్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్.



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) ప్రతినిధి మార్చి 10. మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణిలో ఎమ్మార్పీఎస్ నాయకులు మెదక్ జిల్లా అధికారి ఆర్టిఏ డిటిఓ వెంకట్ స్వామి పై తక్షణమే చర్యలు తీసుకొని విధులనుంచి తొలగించాలని కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఏజెంట్ల వ్యవస్థను తొలగించాలని డిమాండ్ చేశారు. మెదక్ రవాణా శాఖలో రాజ్యమేలుతున్న అవినీతిని పట్టించుకోవడంలేదని జిల్లా కలెక్టర్ కు వివరించారు.విధుల్లో అనధికార వ్యక్తులు అన్నింటా వారిదే పెత్తనం అంతట చెలరేగిపోతున్నారని గత 12 సంవత్సరాలుగా వీరిపై చర్యలు లేవన్నారు ఇకనైనా కలెక్టర్ స్పందించాలన్నారు.ఏజెంట్లు అధికారులకు నడుమ మధ్యవర్తిత్వం వారి ద్వారానే డబ్బు వసూళ్లు తెలిసినా పట్టించుకోని మెదక్ జిల్లా ఆర్టిఏ ఉన్నతాధికారులు లైసెన్సుల జారీ ఏజెంట్ల వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ కార్యనిర్వాహక మెదక్ జిల్లా అధ్యక్షులు అస్త్రగళ్ల బాలరాజ్ మాదిగ,అధ్యక్షులు. ఎంఎస్ఎఫ్ నాయకులు సంజీవులు సంపత్ కుమార్ టిఎంఆర్పిఎస్ శ్రీనివాస్ ప్రభాకర్ సంజీవులు కృష్ణ నర్సింలు డిమాండ్ చేస్తూ గత 12 సంవత్సరాల నుండి రవాణా శాఖలో అంతులేని అవినీతి రాజ్యమేలుతోంది. పట్టించుకునే నాధుడే కరువయ్యారు ప్రైవేట్ వ్యక్తులే అధికారులుగా చలామణి అవుతూ విధులు నిర్వర్తిస్తున్న తీరు విస్తుగొల్పుతోంది. వారి చేతుల్లోనే కీలక పైళ్లు, వాటిపై నెంబర్ల ద్వారా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. లాగిన్ ఐడీ, పాస్ వర్డ్ కూడా ఉండటం ఇందుకు నిదర్శం రవాణా శాఖలో కొందరు అధికారులు బినామీ వ్యక్తులను నియమిం చుకుని వారి ద్వారానే ఏజెంట్ల ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ప్రత్యక్ష సాక్షులు ఉన్నతమైన అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు ఏళ్ల తరబడిగా ఈ అక్రమ లైసెన్స్ జారీ కొనసాగుతున్నప్ప టికీ ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంపై కమిషన్ల కకృతి కారణంగానే జాప్యం జరుగుతుందని అన్నారు ఆర్టిఏ బినామీ వారి కనుసన్నల్లోనే ఇదంతా ఇంత అవినీతి జరుగుతుంటే జిల్లా కలెక్టర్ గారు పట్టించకపోవడం కారణంగానే అనధికారికంగా బినామీ ఏజెంట్లు ఇచ్చే లైసెన్సుల ద్వారా నిరుద్యోగ జీవితాలు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోతున్న జిల్లా యంత్రాంగానికి పట్టింపు లేదన్నారు పూర్తిగా లైసెన్సుల ఏజెంట్ల వ్యవస్థను రద్దు చేయాలని ఇప్పటికైనా గుర్తుతెలియని వారు లైసె న్స్ కార్యకపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ వ్యక్తులతో విధులు నిర్వహిస్తున్న కారణమైన కారకులైన జిల్లా రవాణా అధికారులపై వీరికి అండగా నిలిచే వ్యక్తులపై కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజావాణిలో కలెక్టర్ గారికి ఫిర్యాదు అనంతరం డిమాండ్ చేశారు. ఇకనైనా యువత తన డ్రైవింగ్ లైసెన్స్ విధానాల పట్ల పూర్తి అవగాహన ప్రభుత్వ ద్వారా పరచాలన్నారు ఎవరికి అవగాహన లేని కారణంగానే మెదక్ రవాణా శాఖ కార్యాలయాల్లో అవినీతి నిలయంగా మారింది ఇకనైనా అరికట్టేందుకు ప్రభుత్వం నిఘా ద్వారా ఎన్ని సంస్కరణలు తీసుకువస్తున్నా అధికారుల లంచాల వసూళ్ల పనితీరు మారడం లేదన్నారు అవినీతిని అంతకంతకూ ప్రోత్సహించే కార్యాలయ సిబ్బందిని గుర్తించాలన్నారు ఇకనైనా బినామీ ఏజెంట్ల వ్యవస్థను నియంత్రించకుంటే నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ల పట్ల లారీలు ఇతర వాహనాలను ద్వారా పొందే ఫిట్నెస్ సర్టిఫికెట్లు లైసెన్సును పూర్తిస్థాయిలో గుర్తించాలన్నారు అనధికారికంగా లైసెన్సులు ఇచ్చే బ్రోకర్లపై నిబంధనల నియంత్రణ లేకపోవడం వలన ఏజెంట్ల సిబ్బంది విచ్చలవిడిగా చెలరేగుతున్నారని వారు డిమాండ్ చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# యువతకు, మహిళలకు అన్నిరకాల క్రీడారంగాలలో ప్రాధాన్యత

● బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి




రాజేంద్రనగర్ మార్చి 10 (నగరనిజం న్యూస్ ) తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన జాతిపిత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టిన రోజు 17 ఫిబ్రవరి పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి మణికొండ సీనియర్ నాయకుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆద్వర్యంలో రాజేంద్రనగర్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పెద్ద మంగళారంలో హాట్ స్పాట్ క్రికెట్ గ్రౌండ్ లో కే.సి.ఆర్ ట్రోఫీలు జరిగాయి.బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పట్లోల్ల కార్తీక్ రెడ్డి పుట్టిన రోజు 1 మార్చి రోజున ఫైనల్ ఆట ఆడడం జరిగినదని, మున్ముందు యువతకు, మహిళలకు అన్నిరకాల క్రీడారంగాలలో ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి ట్రోఫీలను జరుపడానికి యోచన చేస్తున్నట్లు ఉపేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.కే.సీ.ఆర్ క్రికెట్ ట్రోఫీలో మొదటి స్థానం కైవసం చేసుకున్న ఆల్ఫా 11 టీం శ్రీకాంత్ కు 75,000, రెండవ స్థానం 50,000 లు ఆరోలియా అవేంజర్స్ టీం అజయ్ కి మరియు జై హనుమాన్ 11 టీంకి మూడవ స్థానం 25,000 రమేష్ తో పాటు సిరీస్ ప్రథమ ఆటగానిగా దీపక్ సింగ్, బ్యాట్స్ మ్యాన్ గా రమేష్ సింగ్ సాధించారని అట్లాగే ఆల్ఫా 11 టీం వారిలో బెస్ట్ బౌలర్ మనోజ్ కాగా, బెస్ట్ ఫీల్డర్ రఘులకు, బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి కర కమలములచే ఆదివారం విజేతలకు ట్రోఫీలు అందజేయడం జరిగినదని, ఇట్టి కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, రామసుబ్బ రెడ్డి, మాల్యాద్రి నాయుడు, యాలాల కిరణ్, శ్రీనాథ్, భానుచందర్, సుమనళిని, కందాడ ప్రవీణ్, కృపాకర్, మహేందర్, రమణ మూర్తి, హుసేన్, తిరుపతి, సాగర్, మోనిష్, బిందు, అనుషా, అన్ను, సంధ్య తది తరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్..

● ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్




మార్చి 10 (నగరనిజం న్యూస్ )కులఘనన చేసినా.. ఎస్సీ వర్గీకరణ చేసినా. పార్టీ, ప్రభుత్వ, చట్ట సభల్లో బీసీ, ఎస్సి, ఎస్టీ లకు పదవులు ఇచ్చినా అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్ లో మేడియా తో మాట్లాడుతూ మొదట వచ్చిన ఎమ్మెల్సీలలో బిసి లకు రెండు ఒక మైనార్టీకి ఇచ్చామని తర్వాత 2 రాజ్యసభ సీట్లు వస్తే ఒక సీటు యువ బిసి నేత అనిల్ కుమార్ యాదవ్ ఇచ్చామన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీలు అవకాశాలు వస్తే ఒక సీటు పొత్తు ధర్మంలో సీపీఐ కి ఇచ్చాము. వారు కూడా అక్కడ బిసి అభ్యర్థి కి ఇవ్వడం హర్షించదగ్గ విషయంమన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 3 వస్తే ఒక ఎస్టీ, ఒక ఎస్సీ, ఒక బిసి మహిళకు ఇచ్చాము..ముఖ్యమంత్రి రెడ్డి కి అవకాశం వస్తే పీసీసీ గా నాకు ఒక బిసి సామాజిక వర్గానికి అవకాశం ఇచ్చారు. ఏ అవకాశం వచ్చినా బిసి లకు ఎస్సి, ఎస్టీ లకు ప్రముఖ స్థానం ఇస్తూ కాంగ్రెస్ మంచి అవకాశాలు కల్పిస్తుందన్నారు. .అందుకే దేశంలో ఎక్కడా లేని విదంగా కుల ఘనన చేసి 56 శాతం బీసీ లు ఉన్నారని తేల్చి చెప్పాము. అసెంబ్లీ లో బిల్లు పెట్టి తీర్మానం చేసి దేశ వ్యాప్తంగా బిసి కులఘనన అయ్యేలా పోరాటం చేస్తాం..సామాజిక న్యాయానికి తెలంగాణ ప్రభుత్వం రోల్ మాడల్ గా ఉంటుంది..కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతంలోనే సామాజిక న్యాయం ఉంటుందన్నారు.

# ప్రజావాణికి 62 ఫిర్యాదుల వెల్లువ



ఇబ్రహీంపట్నం, మార్చి 10 ( నగరనిజం ) : ప్రజావాణి అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (62) ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి సంగీతకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సంగీత మాట్లాడుతూ...ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ%-% 29, ఇతర శాఖలు %-% 33, మొత్తం 62 దరఖస్తులు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ ఇతర రసాయన పరిశ్రమల వల్ల విషంగా మారుతున్న భూగర్భ జలాలు

● చౌటుప్పల్ మండల అన్ని గ్రామాల నుండి పరిశ్రమలకు నీటి సరఫరా

● అడుగంటి పోతున్న భూగర్భ జలాలు

● తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు వినతిపత్రం



చౌటుప్పల్ మార్చ్ 10 (నగరనిజం) : చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలో ఉన్న దివీస్ ఇతర రసాయన పరిశ్రమ వలన, భూగర్భ జలాలు విషతుల్యం కావడంతో వ్యవసాయదారులు, గీతకార్మికులు అన్ని వర్గాల ప్రజలు నష్టపోతున్నారు. తాళ్లసింగారం గ్రామ రెవెన్యూ ఫరిధిలో కలిగిఉన్న సర్వేనెం. 70, 71, 72, 160, 161 మొత్తంగా పది ఎకరాల వ్యవసాయ భూమి కలిగి ఉన్నాము. మా భూముల నుండి మూసి కాల్వను ప్రభుత్వ అనుమతి లేకుండా తరలించుకుపోతున్నారు. ఈ విషయముపై తగు చర్యలు తీసుకోవాలని విన్నపం. బొంగు చంద్రశేఖర్ తండ్రి అంజయ్య గ్రామం తాళ్లసింగారంమండలం చౌటుప్పల్ , మాగ్రామానికి రెండు నుండి మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న దివీస్ ఇతర రసాయన పరిశ్రమ వెదజల్లుతున్న రసాయనాలతో భూగర్భ జలాలు విషతుల్యమైతున్నాయి. అంతేగాక మూసి జలాలలతో గ్రామాలలో ఉన్న వ్యవసాయదారులు నష్టపోతున్నారు. ఆనీటితో పండిన పంటలు ప్రజలు తినలేక పోతున్నారు. గీతా కార్మికులు పూర్తిగా నష్టపోయి కుటుంబాలకు కుటుంభాలు గ్రామాలనుండి తరలిపోతున్నారు. ఈ నేపద్యంలో కొందరు ప్రభుత్వ అనుమతులు లేకుండా మూసి కాల్వకు గండి కొట్టి నీటిని తరలించుకుపోతున్నారు. గత అయిదు సంవత్సరాల క్రితమె దివీస్ పరిశ్రమ వారు మా భూములనుండి అక్రమంగా కాల్వ తవ్వి మూసినీటిని తరలించుకు పోవడానికి ప్రయత్నం చేయగా మేము అడ్డుకుంటిమి. కొందరు స్వార్థపర శక్తులు అట్టి కాల్వను పునర్నిర్మాణం చేస్తున్న తరుణాన తాము చౌటుప్పల్ ఆర్డీఓకు, తహసిల్దార్ కు , చిన్ననీటి పారుదల అధికారులకు ఈ విషయముపై పలమార్లు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసి యుంటిమి. అయినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడమేగాక, మేము ఏమి చేయలేము కలెక్టర్ కు పిర్యాదు చేయమని ఉచిత సలహా ఇవ్వడమేగాకుండా గ్రామస్తులే సమస్యను పరిష్కరించుకోవాలని చెపుతున్నారు.కావున మా వ్యవసాయభూములనుండి దివీస్, ఇతర రసాయన కంపనీల వారి అనుచరులు అక్రమంగా మూసి కాల్వను గండికొట్టి తీసుకపోవడం వలన మా యొక్క భూమలు నష్టపోవడమేగాకుండా మా వ్యవసాయ భూములు విషతుల్యమై పంటలకు నష్టం జరిగే అవకాశమున్నది. అంతేగాకుండా ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు తినలేని పరిస్థితలు ఏర్పడుతున్నాయి.అంతేగాక తాము తమ వ్యవసాయ భూముల్లో సుభాష్ పాలేకర్ వ్యవసాయపద్ధతి ప్రకృతి వ్యవసాయంచేయుచున్నాము. విషతుల్యమైన నీటివలన భూగర్భ జలాలు కలుషితమై భవిష్యత్తులో ముందు తరాలు వివిధ రోగాలభారినపడకుండా కాపాడవల్సిన బాధ్యత ఉంది. ఇది వ్యక్తిగతంగా నష్టం చేయడమేగాకుండా సమాజ శ్రేయస్సు దృష్ట్యా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేగాక కొందరు రోడ్డుకు అడ్డంగా అక్రమంగా పైప్ లైన్ వేసి ప్రజలు రైతులు, గీతకార్మికుల, పశువుల, గొర్రెల రాకపోకలకు తీవ్ర అంతరాయాన్ని రోడ్ బ్లాక్ చేయడంతో ప్రతి ఒక్కరు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అక్రమంగా మా భూములనుండి వేస్తున్న పైప్ ను ఆపివేయడమేగాకుండా వారిపై వారిని ప్రోత్సహిస్తున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలని కోరుతున్నామని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందచేశారు.

# మంత్రి పొంగులేటితో సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్‌యుసిసి బోర్డు సభ్యులు సాయిబాబా భేటీ



హైదరాబాద్ మార్చి 10 (నగరనిజం న్యూస్ ) సచివాలయం లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో సౌత్ సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి బోర్డు సభ్యులు సాయిబాబా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ స్థలాలు అమ్మకాలపై చర్చిస్తూ. ప్రభుత్వ ఆస్తి - ప్రజల ఆస్తి అని.. వృధా చేయొద్దు అని ప్రభుత్వ భూములు అమ్మకాలను వెనక్కి తీసుకొని అవి పేద ప్రజలకు అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.. 80 శాతం మంది పేద ప్రజలకు సొంత ఇల్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు.. ఆ పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చినట్టు అవుతుంది. నేటి తరానికి కాకుండా భవిష్యత్తు భావితరాలకు కూడా ఇది ఉపయోగపడుతుంది ఒకసారి ఆలోచించి మళ్లీ నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగింది.. లేదా ఎస్సీ, ఎస్టీ, బీసీ చదువుకునే విద్యార్థులకు హాస్టళ్ళు, గురుకుల పాఠశాలకు సొంత భవనాలు లేవు..అద్దె భవనాల్లోనే అరా కోరా సరి చాలని ప్రాంతాల్లోనే ఉంటున్నారు.. కావున ఇది కూడా మీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూములను అమ్మకాల కాకుండా పేద ప్రజలకు ఉపయోగపడేలాగా చర్యలు తీసుకోవాలని మంత్రి గారి తో చర్చించడం జరిగింది

# విద్యార్థులు ఉన్నతంగా చదవాలి

● ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు

● విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ



ఇబ్రహీంపట్నం, మార్చి 10 ( నగరనిజం ) : విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లింకాక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ గుడివాక లక్ష్మి సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ... విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మొబైల్, ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. సమయాన్ని వృధాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నతనంలోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. చక్కటి క్రమశిక్షణతో చక్కగా విద్యను అభ్యసించాలన్నారు. ప్రణాళిక బద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. అనంతరం స్పోర్ట్స్ డ్రెస్ లు పంపిణీ చేసిన క్లింకార ఫౌండేషన్ చైర్మన్ ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ హిర్యానాయక్, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, యూత్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు జ్యోతి, అచ్చన శ్రీశైలం, అభిమాన్యు యూత్ వైస్ ప్రెసిడెంట్ లింగం, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో అక్రమ నిర్మాణాల జోరు

● నోటీసులతోనే సరి పెడుతున్న మున్సిపల్ అధికారులు

● నోటీసులను సైతం లెక్కచేయకుండా ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు

● అదనపు అంతస్తుల నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

● పీర్జాదిగూడలో అక్రమ నిర్మాణాలు - నగర ప్రజల ఆందోళన



మేడిపల్లి, మార్చి 10 (నగరనిజం): నగరంలో ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, అనుమతులు లేకుండా అదనపు అంతస్తుల నిర్మాణాలు పెచ్చరిల్లుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ ఎలాంటి సెట్‌బ్యాక్‌లు లేకుండా ఈ అక్రమ నిర్మాణాలు కొనసాగుతుండటంపై నగర ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి అనేక అనుమానాలకు తావిస్తోంది.



### అక్రమ నిర్మాణాల వేగం పెరుగుతున్నదెందుకు?

పీర్జాదిగూడ నగరపరిధిలోని 2వ డివిజన్ సాయిరాం నగర్ కాలనీలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ అనుమతిని జి ప్లస్ 2 అంతస్తులకు మాత్రమే పొందినప్పటికీ, ఎలాంటి పార్కింగ్ స్థలం విడిచిపెట్టకుండా మరొక అదనపు అంతస్తు నిర్మిస్తున్నారు. ఇది కార్పొరేషన్ ఆదాయానికి భారీగా నష్టం కలిగించడమే కాకుండా, పట్టణ నిర్మాణ నిబంధనలను పూర్తిగా కాలరాస్తోంది.

### టౌన్ ప్లానింగ్ అధికారుల స్పందన

టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై కేవలం నోటీసులు పంపించడానికే పరిమితమవుతున్నారు. కానీ, ఈ చర్యలు సరిపోవని, కఠినమైన చర్యలు తీసుకుంటేనే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయగలమని పలువురు అభిప్రాయపడుతున్నారు. కార్పొరేషన్ అభివృద్ధి చెందాలంటే ఆదాయ మార్గాలను అన్వేషిస్తూ, అవి కోల్పోకుండా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### కార్పొరేటర్ల అండతో అక్రమాలు

గత ఐదు సంవత్సరాలుగా కార్పొరేటర్ల అండదండలతో అక్రమ నిర్మాణదారులు చెలరేగిపోతున్నారు. ఇప్పటికీ అదే ధోరణి కొనసాగుతున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కమిషనర్, స్పెషల్ అధికారి వెంటనే జోక్యం చేసుకొని, అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. ఇది కేవలం నగర అభివృద్ధి కోసమే కాకుండా, భవిష్యత్‌లో ఇటువంటి అక్రమ నిర్మాణాలను నిరోధించేందుకు కూడా అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు.

# శ్రీ శ్రీ శ్రీ సద్గురు మాణిక్యేశ్వరి మాత విగ్రహ ప్రతిష్టాపన

● ఘనంగా పూజలు సందర్శించిన పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి



నారాయణపేట,మార్చి 10,( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ మాణిక్యేశ్వరి మాత దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణిక రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలగొంది వీరన్న, కాంగ్రెస్ పట్టణ మరికల్ అధ్యక్షులు హరీష్ కుమార్ నాయకులు రామకృష్ణారెడ్డి, రాఘవేంద్ర, గోవర్ధన్, రామకృష్ణ, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సాహి చౌదరి రెస్టారెంట్ ప్రారంభం



ఖమ్మం: మార్చి 10, ( నగర నిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటాపురం- గోకినపల్లి గ్రామాల మధ్యలో ఖమ్మం- కోదాడ జాతీయ రహదారి పక్కన ఎస్ సందీప్ నిర్వహణలో సాహి రెస్టారెంట్ దాబా నిన్న కుటుంబ సభ్యుల సమక్షంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు సందీప్ మాట్లాడుతూ నాన్ వెజ్ బిర్యానీలు తందూరి ధమ్ బిర్యాని రోటి పరోటా వంటి అన్ని రకాల ఐటమ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టెలికాం శాఖ డైరెక్టర్ ఉమెన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ పికిల్స్ ఇంటర్నేషనల్ బ్రాండ్ షాప్‌ను ప్రారంభించిన తుంబురు.దయాకర్ రెడ్డి

- జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాయల్ పికల్స్ ఖ్యాతి పొందాలి





ఖమ్మం: మార్చి 10, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం నగరం, బ్యాంకు కాలనీ బైపాస్ రోడ్డు లో రాయల్ పికల్స్ ఇంటర్నేషనల్ బ్రాండ్ ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు.దయాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నిర్వాహకురాలు రాయల కృష్ణవేణి ని దయాకర్ రెడ్డి అభినందించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖమ్మం నుంచి వెజ్,నాన్ వెజ్ పచ్చళ్ళు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని అనేక బ్రాంచీలు స్థాపించాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకుడు రవి కిరణ్ పికెల్స్ స్టాల్ ను సందర్శించి కృష్ణవేణి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాయల కృష్ణవేణి, ఖమ్మం నగర కార్పొరేటర్లు మోతారపు శ్రావణి -సుధాకర్, మిక్కిలినేని మంజుల - నరేందర్,దొబ్బల.సౌజన్య, జొన్నలగడ్డ రవి కుమార్, పోపూరి వాణి, మాట్టూరి వెంకటేశ్వరరావు, గుర్రం.జగన్, ఉడుగు.రమేష్,భూక్యా.సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని , వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- ఆమెకు భారతరత్న ఇవ్వాలి
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు



ఖమ్మం : మార్చి 10, ( నగరనిజం ప్రతినిధి ):ఖమ్మం : సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్లూరి విజయ్ కుమార్ అధ్యక్షతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పూలే ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగాతెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జయంతిని వర్ధంతిని నిర్వహించాలని స్కూళ్లలో కాలేజీలలో చిత్రపటాలు ఏర్పాటు చేయాలని ఆమెకు భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆమె గొప్ప సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు . సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగి మహిళకు ఆదర్శంగా నిలిచారు . భర్త జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించడానికి కృషి చేశారు . అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన గొప్ప మహిళ . భయంకరమైన ప్లేగు వ్యాధి తో బాధపడుతున్న వారికి సేవ చేస్తూనే మరణించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు జిల్లా సెక్రటరీ మిర్యాల నాగరాజు యం.బి.సి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాసాటి హనుమంత రావు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య జి.వెంకన్న రమేష్ సుదర్శన్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు కొరివి ధనలక్ష్మి యన్. సుజాత తీగల రాము తదితరులు పాల్గొన్నారు .

## బత్తుల.అన్నపూర్ణను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం /మార్చి 10, ( నగర నిజం ప్రతినిధి ): ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన బత్తుల.అన్నపూర్ణ ఇటీవల పరాలసిస్ కి గురై,ఖమ్మం లోని ప్రశాంతి హాస్పిటల్ లో చికిత్స పొంది,వరంగల్ క్రాస్ రోడ్ లోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ, వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి బాధితురాలిని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.వారికి మరియు వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,శేఖర్,అంబేత్కర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి

- ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్. మాజీ సర్పంచ్ మామిళ్ళ సంతోష విట్టల్.











షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 10 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి తవుర్య ఆధ్వర్యంలో నిర్వయించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిగామ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ మామిళ్ళ సంతోష్,ఈ కార్యక్రమంలో మంకల అన్నపూర్ణ , స్కూల్ చైర్మన్ భాగ్య , ఉపాధ్యాయులు , అగన్వాడి టీచర్లు, జి శివ లీల, మంజుల, ఆయాలు నీలమ్మ గిరిజ , విద్యార్థులు , గ్రామ యువకులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని

- వీపనగండ్ల మండలం -గోపాల్ పేట్ మండలం వివిధ మండలాల్లో సంతకాల సేకరణ విజయవంతం
- జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపు నరసింహ మాదిగ ఆధ్వర్యంలో



వనపర్తి జిల్లా/ నగర నిజం మార్చి 10 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు ): స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రతినిత్యం కోసం చట్ట సాధనకై దశలవారీగా ఉద్యమం బడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం నిధులు కేటాయించాలి ఎన్ పీ ఆర్ డి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపు నరసింహ మాదిగ ఆదివారంలో సోమవారం నాడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ మున్సిపాలిటీ మండల జిల్లా పరిషత్తులలో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ లక్ష సంతకాల సేకరణ భాగంగా వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో మరియు గోపాల్పేట్ మండలం వివిధ మండలాలు గ్రామాలలో సంతకాల సేకరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపు నరసింహ జిల్లా కమిటీ సభ్యులు తదితరు పాల్గొన్నారు

## రేమద్దుల గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- త్వరలో సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళన తప్పదు ప్రభుత్వానికి డిమాండ్
- గ్రామంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ పర్యటన







వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 10 పాన్‌గల్ మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గ్రామ సమస్యలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సోమవారం నాడు సర్వే చేయడంతో ఇందులో భాగంగా మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో సర్వేలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ పాల్గొని గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీయడం జరిగింది ఈ సందర్భంగా ఎండి జబ్బార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ 13 నెలల పాలన గ్రామాలను నిర్వీర్యం చేశాయని అన్నారు రేమద్దుల గ్రామంలో ఈ కాలంలో గ్రామానికి బీటీ రోడ్ల సౌకర్యం లేక వాహనదారులు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్ల బాగు కోసం సంబధిత మంత్రి జూపల్లి కృష్ణారావు కి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న బీటీ రోడ్లు అలాగే పెండింగ్లో ఉన్నాయని ఇప్పటికైనా ఈ ఒక సమస్యలను వీళ్లను త్వరగా పరిష్కరించాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేశారు అన్నారు గ్రామంలో ఒకటవ వార్డులో చాలా కాలం నుంచి పాత కోనేరు బావి చాలా ప్రమాదకరంగా ఉన్నదని పిల్లలు వృద్ధులు అకస్మాత్తుగా బావిలో పడి చనిపోయే ప్రమాదం ఉంది కాబట్టి వెంటనే పంచాయతీ కార్యదర్శి మరియు ఎంపీడీవో గారు గుర్తించేసుకుని కోనేరు బావిని పూడ్చాలని ఇండ్ల మధ్యలో ఎలాంటి రక్షణ లేకుండా ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫారం ను ఊరి బయటకు మార్చాలని డిమాండ్ చేశారు గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు సరిగా లేక మురుగు నీరు రోడ్లపై పారుతూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు కాబట్టి వెంటనే సిసి రోడ్లు డ్రైనేజీలు పూర్తి చేయాలని అధికారులను కోరారు గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారం పొదలు పనికిరాని చెట్లు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ప్రకటిస్తున్న ఆరు గ్యారంటీల పథకాలు ప్రధానంగా రైతు రుణమాఫీ రైతు భరోసా రేషన్ కార్డ్స్ పెన్షన్స్ ఇందిరమ్మ ఇండ్లు సన్న వడ్లకు బోనస్ అర్హులైన పేదలకు అందక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని దీనివల్ల ప్రజలు నానా రకాల ఇబ్బందులు ఎదురుకుంటున్నారు ఇలాంటి సమస్యలు జిల్లాలో అన్ని గ్రామాల్లో ఉన్నాయని అన్నారు గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సి పి ఎం పార్టీగా అన్ని గ్రామాలలో సర్వేలు చేస్తున్నామని అందులో భాగంగా రేమద్దుల గ్రామం లో ప్రజలు గ్రామ సమస్యలపై సర్వే కొనసాగుతుందని అన్నారు ప్రజల ద్వారా సర్వేలో వచ్చిన సమస్యలపై అధికారులు వెంటనే జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గుంటి వెంకటయ్య భగత్ ఎం వెంకటయ్య ఎండి కాజా వి భాస్కర్ ఆర్ నిరంజన్ కె వెంకటయ్య శేఖరయ్య బాలకృష్ణ రాములు నర్సింహ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగా ఫలితాలు, నియాకాలు చెప్పట్టాలని డిమాండ్‌తో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట - నిరసన దీక్షలు

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 10 ప్రతినిధి ఎర్రమను బాలరాజు: వనపర్తి జిల్లా కేంద్రంలో మర్రికుంట ధర్నా చౌక్ దగ్గర ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు మచ్చ తిరుపతి మాదిగ అధ్యక్షతన లో సోమవారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది మాదిగ నిరుద్యోగులతో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటం..నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాటిచ్చి తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ ఉద్యమ కార్యాచరణలో భాగంగా.తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తు, మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జరుగు ఈ నిరసన దీక్షను వనపర్తి జిల్లా దళిత సంఘం నాయకులు ప్రారంభించారు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు అనంతరం వనపర్తి జిల్లా హ్యూమన్ ఇంటర్నేషనల్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ మద్దతు తెలిపి సంఘీభావం తెలిపారు జిల్లా అధ్యక్షులు విశ్వం బాబు గారు సంపూర్ణ మద్దతు మందకృష్ణ మాది గారికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అజ్జాపాగ లక్ష్మణ్ మాదిగ ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కన్వీనర్మంద నరసింహ మాదిగ ఎం ఎస్ పి వనపర్తి జిల్లా నాయకులుగంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త తగుల వెంకటస్వామి మాదిగ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు గంధం నాగరాజు మాదిగ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ సభ్యులు జోగు శాంతన్న మాదిగ మాజీ సర్పంచ్ తాడుపర్తి డాక్టర్ భగవంతు సార్ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు గంధం కృష్ణయ్య మాదిగ వి హెచ్ పి ఎస్ వనపర్తి పట్టణ అధ్యక్షులు మాలపల్లి మన్యం మాదిగ మాజీ ఎంపిటిసి సభ్యులు హ్యూమన్ ఇంటర్నేషనల్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులుగద్వాల ఆంజనేయులు జిటి శ్యామ్ కుమార్ మాదిగ కొత్తకోట మండలం నాయకులురాములు మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది

- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



నారాయణపేట మార్చి 10,( నగరనిజం): ఎం. ఎన్. మద్దయ్య ఏఆర్ఎస్ఐగా జోగులాంబ గద్వాల జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ గా పదోన్నతి పొంది బదిలీపై నారాయణపేట జిల్లాకు రావడం జరిగింది. సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారిని ఎస్పీ ప్రధాన కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఎస్పీ గారు ప్రమోషన్ పొందిన మద్దయ్యకు రెండు స్టార్లను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ... ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఎంతో ఉత్సాహానిస్తుందని, దాంతోపాటు బాధ్యతను కూడా పెంచుతుందని తెలిపారు. విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నరసింహ పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సిపిఆర్ చేసి నవజాత శిశువును ప్రాణం కాపాడిన - నర్వ 108 సిబ్బంది-




నారాయణపేట, మార్చి 10,( నగర నిజం):నారాయణపేట జిల్లా :నర్వ మండలంలోని,రాయికోడు గ్రామానికి చెందిన అఖిల' తన మొదటి కాన్పు కోసం నర్వ ప్రభుత్వాసుపత్రికి వచ్చింది తనకు మొదటి కాన్పులో మగ శిశువు ఆస్పత్రిలోనే జన్మించిన తరువాత ఆ నవజాత శిశువు కదలికలు లేకపోవడం, శ్వాస లేకపోవడం, మరియు పుట్టగానే ఏడవకపోవడం తల్లి కడుపులోనే ఉమ్మనీరు మింగడంతో, ఆనవజాత శిశువు చనిపోయిందని భావించిన తరుణంలోనే వెంటనే ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న నర్సు తో పాటు బంధువులు 108 అంబులెన్సుకి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న నర్వ అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని,అప్పుడే పుట్టిన నవజాత శిశువును ఆసుపత్రిలో నుంచి అంబులెన్స్ లోకి తీసుకొని, ఈ ఆర్ సి పి డాక్టర్ శివ మౌనిక సూచనలతో "సి పి ఆర్ " చేస్తూ మరియు నవజాత శిశువుకు ఆక్సిజన్ మరియు మందులు అందిస్తూ, వారి సూచనలతో 108 ఈఎంటి రాజకుమార్ గారు " ప్రథమ చికిత్స " చేయడం వల్ల నవజాత శిశువును బ్రతికించగలిగారని మహబూబ్నగర్ జిల్లా ఆస్పత్రి చిన్న పిల్లల వైద్యురాలు , డాక్టర్ మమతా గారు, నర్వ 108 అంబులెన్స్ సిబ్బందిని బంధువులు, సంస్థ అధికారులు, జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ గారు సిబ్బందిని అభినందించారు.

# ప్రజావాణి అర్జీలకు...గుణాత్మక పరిష్కారం చూపాలి

- టైం బౌండ్ లో ఫిర్యాదులు , వినతులు పరిష్కరించాలి.
- 60 దరఖాస్తులు స్వీకరణ
- ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/నగర నిజం మార్చి,10, 2025ప్రజావాణి అర్జీలకు... గుణాత్మక పరిష్కారం చూపాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రభుత్వ జిల్లా అధికారులకు సూచించారు. టైం బౌండ్ లో ప్రజా ఫిర్యాదులు , వినతులు పరిష్కరించాలన్నారు.మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజావాణికి (60) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- సాగు నీటి నిర్వహణ, సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




మెదక్ బ్యూరో /నగర నిజం, హైదరాబాదు సచివాలయం నుంచి సాగు నీటి నిర్వహణ, సరఫరాపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ పీ. గోపి, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య మాధ్యమం) ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లిఅదనపు కలెక్టర్ నగేష్ , ఏఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య,మున్సిపల్ కమిషనర్లు, లతో కలిసి జిల్లా కలెక్టర్ లి ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి మాట్లాడుతూ.. నీటి పారుదల, వ్యవసాయ, విద్యుత్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పంటలకు సాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని, ఎగువ భాగాన రైతులు ఎక్కువ మోటార్ లు పెడుతున్నారని, చివరి ఆయకట్టు వరకు కూడా సాగు నీరు అందించాలని, సాగు నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఎక్కడా పంటలు ఎండి పోకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ వ్యవసాయ అధికారులతో సమావేశమై తగు సూచనలు సలహాలు అందిస్తూ ఇరిగేషన్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు కచ్చితంగా క్షేత్రస్థాయిలో ఉండాలని, వరి పంట సాగునీరు అందించేందుకు వేసవి ని దృష్టిలో పెట్టుకొని నీరు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.కాలువలను సందర్శించాలని నీరు వృధా కాకుండా చూడాలన్నారు. నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కలిపించాలన్నారు.రైతులకు సాగునీరు సరఫరా పై అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఏఓ ) వినయ్, నీటిపారుదల శాఖ ఈఈ, శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పాపను ఎత్తుక పోవడానికి ప్రయత్నం

- అంగన్వాడి స్కూల్ టీచర్ చుట్టుపక్కల వారిని అరవగా ఆ వ్యక్తి పరార్.



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్ : పోలీస్ స్టేషన్ పరిధిలోగల కల్లకాల్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో అంగన్వాడి స్కూల్లో ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి స్కూల్ నుండి చిన్న పాపను ఎత్తుక పోవడానికి ప్రయత్నించగా అంగన్వాడి స్కూల్ టీచర్ చుట్టుపక్కల వారిని చూసుకొని అరవగా ఆ వ్యక్తి పారిపోవడం జరిగింది అంగన్వాడీ టీచర్ అయిన కృష్ణవేణి కాళ్లకల్ గ్రామం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని ఎస్ఐ సుభాష్ గౌడ్ మీడియాతో తెలిపారు.

# సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణికి 57 దరఖాస్తులు



మెదక్ బ్యూరో /నగర నిజం: సంగారెడ్డి జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తు దారులు 57 దరఖాస్తులను తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించారు. రెవెన్యూ శాఖ 25 ,సర్వే ల్యాండ్ 07, పౌర సరఫరాల శాఖ 02, మార్క్ ఫెడ్ 01, పంచాయతీ పి టి విభాగం 04, పంచాయతీరాజ్ 02, మున్సిపల్ 04, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 09, విద్యాశాఖ 02, వ్యవసాయ శాఖ 01, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీ.ఆర్.ఓ పద్మజ రాణి, వివిద శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాదు సచివాలయం నుంచి సాగు నీటి నిర్వహణ

- సోమవారం హైదరాబాదు సచివాలయం నుంచి సాగు నీటి నిర్వహణ, సరఫరాపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ పీ. గోపి, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం.




మెదక్ బ్యూరో/ నగర నిజం:సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి మాట్లాడుతూ.. నీటి పారుదల, వ్యవసాయ, విద్యుత్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పంటలకు సాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని, ఎగువ భాగాన రైతులు ఎక్కువ మోటార్ లు పెడుతున్నారని, చివరి ఆయకట్టు వరకు కూడా సాగు నీరు అందించాలని, సాగు నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఎక్కడా పంటలు ఎండి పోకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ వ్యవసాయ అధికారులతో సమావేశమై తగు సూచనలు సలహాలు అందిస్తూ ఇరిగేషన్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు కచ్చితంగా క్షేత్రస్థాయిలో ఉండాలని, వరి పంట సాగునీరు అందించేందుకు వేసవి ని దృష్టిలో పెట్టుకొని నీరు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.కాలువలను సందర్శించాలని నీరు వృధా కాకుండా చూడాలన్నారు. నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కలిపించాలన్నారు.రైతులకు సాగునీరు సరఫరా పై అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఏఓ రాధిక, నీటిపారుదల శాఖ ఈఈ ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్‌ను ప్రారంభించిన పోలీస్ సి.ఐ రంగ కృష్ణ




మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్, మార్చి,10. తూప్రాన్ పట్టణంలో మహిపాల్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.కే.ఎలక్ట్రిక్ బైక్ షోరూమ్ ను పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ, ఎస్. ఐ2 యాదగిరి తో కలిసి సోమవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఎలక్ట్రిక్ బైక్ ను స్టార్ట్ చేసి నడిపించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ రంగ కృష్ణ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా డీజిల్, పెట్రోల్ వాహనాలు పూర్తిగా అంతరించి పోయి కాలుష్య నివారణ కోసం అందరూ ఎలక్ట్రిక్ చార్జింగ్ బైక్ లను వాడుతారని తెలిపారు. డీజిల్ పెట్రోల్ వాహనాల వల్ల విపరీతమైన పొగ వచ్చి కలుషితమైన కాలుష్యం పొగ వెదజల్లి మానవుల జీవన విధానానికి అవరోధం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ ఐ 2 యాదగిరి, మహిపాల్ గౌడ్, షోరూమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# జీఎంఆర్ హైదరాబాద్ విమానాశ్రయానికి ప్రపంచ పురస్కారం

- ప్రపంచంలోనే బెస్ట్ విమానాశ్రయంగాఏసీఐ ఏ ఎస్ క్యూ అవార్డు దక్కించుకున్న శంషాబాద్ ఎయిర్ పోర్ట్
- ప్రతిష్టాత్మక పురస్కారం పట్ల హర్షం వ్యక్తం చేసిన సీఈఓ ప్రదీప్ పాణికర్







రాజేంద్రనగర్, మార్చి 10(నగరనిజం ప్రతినిధి): అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రపంచ స్థాయిలో అవార్డులు కొల్లగొడుతున్న శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరోసారి ప్రపంచ స్థాయి పురస్కారం లభించింది. 2024 ఆర్థిక సంవత్సరానికి గాను ఎయిర్పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసీఐ) నిర్వహించిన ఎయిర్పోర్ట్ సర్వీస్ క్వాలిటీ సర్వేలో శంషాబాద్ విమానాశ్రయానికి బెస్ట్ విమానాశ్రయంగా ప్రపంచ స్థాయి పురస్కారం లభించింది. జీఎంఆర్ హైదరాబాద్ విమానాశ్రయానికి మరోసారి ఏఎస్ క్యూ ప్రపంచ స్థాయి పురస్కారం లభించడం పట్ల శంషాబాద్ విమానాశ్రయం సీఈవో ప్రదీప్ పాణికర్ ఆనందం వ్యక్తం చేశారు. ఏసియా, పసిఫిక్ ప్రాంతంలో 2024 ఆర్థిక సంవత్సరానికి గాను 15 నుండి 25 మిలియన్ ప్రయాణికుల సామర్థ్యం విభాగంలో ప్రపంచంలోనే ఉత్తమ విమానాశ్రయంగా శంషాబాద్ విమానాశ్రయానికి పురస్కారం దక్కింది. ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యం పొందిన తరహాలో ప్రయాణికుల సంతృప్తిని అంచనా వేయడానికి గాను ప్రతి ఏటా ఏసీఐ ఏఎస్ క్యూ సర్వే నిర్వహించడం జరుగుతుంది. 30కి పైగా విభాగాల్లో వివానాశ్రయాలు పనితీరును అంచనా వేయడానికి రియల్ టైం సర్వే ద్వారా ప్రయాణికుల అభిప్రాయాలను సేకరించడం ఏసీఐ ఏఎస్ క్యూ ముఖ్య ఉద్దేశ్యం.

**ప్రతిష్టాత్మక పురస్కారం దక్కడం పట్ల గర్వంగా ఉంది - సీఈఓ ప్రదీప్ పాణికర్**

జీఎంఆర్ హైదరాబాద్ (శంషాబాద్) విమానాశ్రయానికి మరోసారి ప్రపంచ స్థాయి గుర్తింపు లభించడం పట్ల సీఈఓ ప్రదీప్ పాణికర్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రయాణికులు అనుభవాన్ని అగ్రభాగాన నిలపడానికి గాను తాము చేస్తున్న ప్రయత్నానికి ఈ పురస్కారం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక ప్రపంచంలో వినూత్న విధానాల్లో జీఎంఆర్ సంస్థ పెట్టుబడును పెడుతూ విమాన ప్రయాణాలను మరింత చిరస్మరణీయంగా మార్చడానికి నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు సీఈవో ప్రదీప్ పాణికర్ స్పష్టం చేశారు. ప్రపంచస్థాయి ఖ్యాతిని దక్కించుకోవడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు చెప్పారు. చారిత్రక పురస్కారాన్ని పురస్కరించుకొని ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తామని ప్రదీప్ పాణికర్ భరోసా ఇచ్చారు.

**జీఎంఆర్ కు అభినందనలు తెలిపిన ఏసీఐ ప్రపంచ డైరెక్టర్ జస్టిస్ ఎర్బచ్చి**

వరుస విజయాలతో దూసుకుపోతూ ప్రపంచం లోనే బెస్ట్ ఎయిర్ పోర్టుగా ఖ్యాతి గడించిన జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ యాజమాన్యానికి ఏసీఐ ప్రపంచ డైరెక్టర్ జనరల్ జస్టిస్ ఎర్బచ్చి అభినందనలు తెలిపారు. ప్రయాణికుల అంచనాలకు మించి అత్యుత్తమ సేవలు అందించడంలో జీఎంఆర్ యాజమాన్యం, సిబ్బంది సఫలీకృతం అయ్యారని ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. ఏఎస్ క్యూ అవార్డు దక్కడం సిబ్బంది సమిష్టి కృషికి అద్దం పడుతుందని జస్టిస్ ఎర్బచ్చి అభినందించారు. అవార్డును దక్కించుకోవడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆయన కొనియాడారు. 2024 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా సగం కంటే అధికంగా ప్రయాణికులు ఏఎస్ క్యూ ఎయిర్ పోర్ట్లో ప్రయాణించడం జరిగిందని ఆయన వివరించారు. హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 5-15 మిలియన్ ప్రయాణికుల విభాగంలో 2009, 2010, 2016, 2017 సంవత్సరాల్లో ప్రపంచంలోనే నెంబర్ వన్ ర్యాంకింగ్ ను దక్కించుకోవడం జరిగిందని జస్టిస్ ఎర్బచ్చి గుర్తు చేశారు. అదేవిధంగా 2022,2023 ఆర్థిక సంవత్సరాల్లో సైతం ఉత్తమ ఎయిర్పోర్ట్ బై సైజ్ మరియు రీజియన్ అవార్డులను దక్కించుకోవడం విశేషం అన్నారు. విమానయాన రంగంలో నాణ్యత ప్రమాణాలను పెంచడానికి ఏసిఐ ప్రపంచ ఏఎస్ క్యూ అవార్డులు ఎంతగానో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# ' విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి '

- విద్యార్థులు సావిత్రిభాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి
- బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్
- పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



ఇబ్రహీంపట్నం, మార్చి 10 ( నగరనిజం ) : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్ అన్నారు. రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పదవ తరగతి విద్యార్థులకు ఇబ్రహీంపట్నం ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్ తమ సొంత నిధులతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు పరీక్ష సమయంలో నూతన ఉత్సాహం నింపిన వారవుతామని, విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, కన్న ఊరుకు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది అని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు లక్ష్య సాధనలో నిమగ్నం కావాలని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని సూచించారు. సమయాన్ని వృధాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంచి మార్కులతో విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు తమ వంతుగా సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ సావిత్రిభాయి పూలెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పి.రాజ్ కుమార్ చర్య పట్ల నియోజకవర్గంలో అభినందనలు వెల్లువెత్తాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏవీఎన్ ఇంజనీరింగ్ కళాశాల 15వ వార్షికోత్సవం



ఇబ్రహీంపట్నం, మార్చి 10 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం పరిధిలోని రాందాస్పల్లి సమీపంలోని ఏవీఎన్ ఇంజినీరింగ్ కళాశాల 15వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రుద్రసంధాన్ 2కే25 ఉత్సవాలను కళాశాల చైర్మన్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. తమ విద్యాసంస్థలు స్థాపించి 40 వసంతాలు పూర్తిచేసుకున్నాయని, అలాగే ఈ ఇంజనీరింగ్ కళాశాల తన పేరు మీదనే ఏర్పాటును చేసి 15 సంవత్సరాలు పూర్తి అయ్యి భావిభారత పౌరులని తయారు చేయటం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. అలాగే ప్రపంచ నలుమూలల తమ విద్యార్థులు వివిధ సంస్థలలో ఉన్నత స్థానాలలో ఉన్నట్లు తెలిపారు. తమ కళాశాలలో చదివిన విద్యార్థులు గొప్ప ఉన్నత స్థానాలలో ఉన్నారని తెలిపారు. తమ కళాశాలలో చదివిన విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని చెప్పారు. అనంతరం ఏవీఎన్ రెడ్డి, కళాశాల సెక్రటరీ నవీన్ రెడ్డి కళాశాలలో విద్య, క్రీడలలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఈ వేడుకలో విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.నాగేశ్వరరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.అబ్దుల్ నబి, ఏఓ డా.సుధీర్ రెడ్డి, కన్వీనర్ డా.రేవతి, కో-కన్వీనర్లు డా.శ్రీనివాసు, రాజశేఖర్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, ఇతర అధ్యాపకులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల తేజోమూర్తి సావిత్రిబాయి పూలే

- సావిత్రిభాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి
- నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంట భిక్షపతి ముదిరాజ్
- ఇబ్రహీంపట్నంలో సావిత్రిభాయి పూలే వర్ధంతి వేడుకలు




ఇబ్రహీంపట్నం, మార్చి ,10,(నగరనిజం): మహిళల తేజోమూర్తి సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంట భిక్షపతి ముదిరాజ్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆమె యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆధునిక భారతదేశ చరిత్రలో కుల వ్యవస్థను సమగ్రంగా విశ్లేషించి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పాఠాలు చెప్పిన చెప్పిన తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. కోట్ల మందిని చైతన్య పరిచి మహిళల జీవితాల్లో వెలుగు నింపిన చైతన్య మూర్తి అన్నారు. సావిత్రిభాయి పూలే సహనానికి, సామాజికోద్యమానికి మారు పేరన్నారు. స్త్రీలు అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రయత్నించిన సావిత్రిబాయి పూలే నేటి తరానికి ఆదర్శనీయురాలని అన్నారు. సావిత్రిభాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు ఇంటి వరకే పరిమితం కాకుండా అధికారానికి దగ్గర కావాలన్నారు. సావిత్రిభాయి పూలే ప్రజల గుండెల్లో చిరకాలం నిలుస్తారన్నారు. సావిత్రిబాయి ఆశయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాలకు విద్య, వైద్యం పూర్తిస్థాయిలో అందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మంచాల మండల మత్స్య శాఖ అధ్యక్షులు తలారి సతీష్ చంద్ర, నియోజకవర్గ నాయకులు కృష్ణ, నాగేష్, నరసింహ, మహేందర్, భాస్కర్, రమేష్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మొండిగౌరెల్లిని ఫ్యూచర్ సిటీలో చేర్చండి



ఇబ్రహీంపట్నం, మార్చి 10 ( నగరనిజం ) : మొండిగౌరెల్లి, మంథన్ గౌరెల్లి గ్రామాలను ఫ్యూచర్ సిటీలో చేర్చాలని గ్రామస్థులు కోరారు. ఈ మేరకు సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మండలంలో అన్ని గ్రామాలను తీసుకొని కేవలం మొండిగౌరెల్లి, మంథన్ గౌరెల్లి గ్రామాలను తీసుకోక పోవడంతో అభివృద్ధిలో వెనుకబడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న చింటపట్ల, మాల్, నల్లవెల్లి గ్రామాలను తీసుకొని, కేవలం కిలో మీటర్ లో ఉన్న మొండిగౌరెల్లి గ్రామాన్ని తీసుకోక పోవడం తీవ్ర అన్యాయం అన్నారు. ఫ్యూచర్ సిటీలో మొండిగౌరెల్లి, మంథన్ గౌరెల్లి గ్రామాలను తీసుకొని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మొండిగౌరెల్లిని యూడీఏలో కలపాలని కోరారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, యాదగిరి రెడ్డి, మర్రిపల్లి అంజయ్య యాదవ్, తాండ్ర రవీందర్, నక్క శ్రీనివాస్ యాదవ్, బుచ్చిరెడ్డి, జంగయ్య, సందీప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు కొండా పరమేష్ గౌడ్ 40 వేల విరాళం

- సీఐ నరేందర్ రెడ్డి కి విరాళం అందజేసిన బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్
- పరమేష్ గౌడ్ ను అభినందించిన సీఐ నరేందర్ రెడ్డి





రాజేంద్రనగర్, మార్చి 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ చేయూతనందించారు. ఈ మేరకు 40 వేల విరాళం చెక్కును సోమవారం నాడు శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి కి అందజేశారు కొండా పరమేష్ గౌడ్.సామాజిక బాధ్యతగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సామాజికవేత్తలు ముందుకు రావాలని శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు వచ్చిన పిలుపుమేరకు స్పందించిన బీజేపీ నేత పరమేష్ గౌడ్.... సామాజిక బాధ్యతగా కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు తన వంతు సహాయంగా 40 వేల విరాళాన్ని పోలీసులకు అందజేశారు. శంషాబాద్ పరిధిలోనితొండుపల్లి లోని 11వ వార్డు లో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి వంతెన పై సీసీ కెమెరాల ఏర్పాటు కోసం విరాళం అందజేయడం జరిగిందని బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్ తెలిపారు. మరోవైపు తొండుపల్లి లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించిన బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్ ను సీఐ నరేందర్ రెడ్డి అభినందించారు. కొండా పరమేష్ గౌడ్ తరహాలో సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పని చేయాలని సీఐ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు రేనట్ల అశోక్ గౌడ్, దామోదర్ గౌడ్ అలియాస్ చంటి పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు అందుకున్న ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ మల్లెపూల వెంకటరమణ




హైదరాబాద్ / నగరనిజం : సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త బిజెపి సాంస్కృతిక సెల్ కన్వీనర్ డా. మల్లెపూల వెంకటరమణ పేద విద్యార్థుల కోసం అట్టడుగునా ఉన్న పేదరికం నిర్మూలన కోసం వయోజన విద్య ప్రాథమిక విద్యను బోధించడం చెడు వైపు నుంచి మంచి వైపుకు నడిపించాలని ఉద్దేశంతో అమ్మా అనాథాశ్రమం ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆశాజ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా ఉచిత విద్యను ప్రవేశపెట్టి దాదాపు మారుమూల ప్రాంతాలలో వంద మందికి పైగా బోధిస్తూ తన వంతు సహాయ సహకారాలు చేస్తూ ముందుకు సాగుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు కృషి చేస్తానని అలాగే సావిత్రిబాయి పూలే విద్య వ్యవస్థను నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తూ తనకంటూ సమాజంలో ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారు టెక్సోస్ యూనివర్సిటీ యూఎస్ఏ అనుబంధ సంస్థ ద్వారా మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డును తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ వెన్నెల (గద్దర్) గారి చేతుల మీద అరుదైన గౌరవాన్ని మల్లెపూల వెంకటరమణ అందుకున్నారు వెన్నెల మాట్లాడుతూ సాంస్కృతి రంగాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా సంప్రదించాలని వెంకటరమణకు సూచించారు పేద కళాకారులకు గుర్తింపు కార్డులు అలాగే స్టేజి ఆర్టిస్టులకు ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం కేటాయించాలని రేషన్ కార్డు లేని వారికి మరియు వయోవృద్ధులైన కళాకారులకు ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్ ఇచ్చి వారి కుటుంబాలలో వెలుగు నింపాలని భాజపా సాంస్కృతిక శాఖ కన్వీనర్ మాట్లాడినారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వరప్రసాద్ గారు మిస్ యూనివర్స్ సృజన సినీ తారలు యూనివర్సిటీ దిగ్గజాలు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డును చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

# గడ్డం రమేష్కు గౌరవ డాక్టరేట్ ప్రధానం




హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణ, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన మంచిర్యాల జిల్లా నివాసి రమేష్ ప్రాథమిక విద్య నుండి ఫిమేల్ వాయిస్ తో పాటలు పాడుతూ జానకమ్మ, సుశీలమ్మ, చిత్రమ్మ గారిని అనుకరిస్తూ తెలంగాణ జానకమ్మ, చిత్రమ్మగా కొనియాడుతూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎన్నో మధురమైన పాటలు శ్రీవారికి ప్రేమలేఖలు మరియు ఎన్నో ఎన్నెన్నో పాటలను తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రేక్షకులను అలరింప చేస్తు, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో ప్రోగ్రామ్స్ ద్వారా ప్రజలని అలరింప చేస్తూ పలు సేవకార్యక్రమ్మాల్లో తన వంతు సహాయ సహకారాల ను అందిస్తున్నందుకు గాను వారి ప్రతిభను గుర్తించి గుడ్ న్యూస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ న్యూయార్క్ యు ఎస్ ఏ యూనివర్సిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ గన్ ఫౌండ్రీ సూర్య లేక్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ శ్రీమతి వెన్నెల ముఖ్యఅతిథిగా వేదికను అలంకరించారు యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మిస్ యూనివర్స్ సృజన సినీ తారలు నాయకులు వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్ పాల్గొని గడ్డం రమేష్ కు కల్చరల్ యాక్టివ్ ఫిమేల్ వాయిస్ క్రింద గౌరవ డాక్టరేటు ప్రధానం చేయడం జరిగింది వారికి డాక్టరేట్ రావడం పట్ల ప్రముఖులు రాజకీయ నాయకులు బంధువులు, గోదావరిఖని,మంచిర్యాల ప్రజలు కళాకారులు అభినందనలు తెలిపారు రమేష్ మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉంది అలాగే సమాజంలో మరింత బాధ్యత పెరిగిందని ఆయన మాట్లాడినారు.

# నామని వెంకట అద్విక కు గౌరవ డాక్టర్ ప్రధానం






హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణ మంచిర్యాల జిల్లాకు చెందిన అద్విక తను చిన్నతనం నుండి భక్తి భావనలో ఉంటూ భగవద్గీత శ్లోకాలను అవలీలగా చెప్పగలిగే చిన్నారి ఎన్నో రికార్డులను బ్రేక్ చేసింది తన వయసు చిన్నదైనా దైవభక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని అటు ప్రాథమిక విద్యను చదువుతూ ఇటు భగవద్గీత శ్లోకాలు ఆన్లైన్ ద్వారా తను ఒక యూట్యూబ్లో ఓపెన్ చేసి క్లాస్ నిర్వహిస్తుంది అలాగే తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్. జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్. ఎన్నో అవార్డులు తన సొంతం చేసుకుంది వీరు మౌనిక రమేష్ కుమార్ గారికి భగవంతుని ఆశీస్సులు ద్వారా వారికి జన్మించి న అదృష్టవంతురాలు ఈ అమ్మాయి మ్యూజిక్ కూడా కంపోజ్ చేయగలదు. యోగాసనాలు ద్వారా ప్రజలను చైతన్యవంతులుగా తయారు చేస్తుంది యోగ ద్వారా సర్వరోగలు పోతాయని సమాజానికి ఈ చిన్న వయసులో తన యూట్యూబ్ ద్వారా ప్రజలకు దగ్గర అవుతుంది ప్రభుత్వం ద్వారా రాష్ట్ర గవర్నర్ పుష్కారానికి వచ్చే రోజుల్లో ఎంపిక చేయాలని పలువు దైవ భక్తులు సంఘసంస్కర్తలు డిమాండ్ చేస్తున్నారు భవిష్యత్తులో చిన్నారి ప్రయాణం చాలా వేగవంతంగా ఉంటుంది ఈ వయసులో గుడ్ న్యూస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ టెక్సోక్ అండ్ న్యూయార్క్ అనుబంధ సంస్థల నుండి గౌరవ డాక్టరేటను ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ శ్రీమతి వెన్నెల గారు నామిని వెంకట అద్విక ప్రదర్శనలను అభినందిస్తూ వారి చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం సోమవారం గన్ ఫౌండ్రీ సూర్య లోక్ కాంప్లెక్స్ లో నిర్వహించిన మహా సదస్సులో గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయడం వారి తల్లిదండ్రులు ఆనందంలో ఉన్నారు చిన్నారికి పలువురు ప్రశంసలు కురిపించారు ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు చిన్నారి మాట్లాడుతూ తనకు అరుదైన గౌరవం రావడం భగవంతుని ఆశీస్సులు తల్లిదండ్రుల ఆశీస్సుల వల్ల నేను ఈ స్థాయిలో ఉన్నాను అని మాట్లాడినారు బంధువులు ప్రముఖులు రాజకీయ నాయకులు మీడియా మిత్రులు అద్వికి అభినందనలు తెలియజేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE